ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శనివారం 12-09-2026 పేజీలు : 16



## ఒకే వ్యక్తికి రెండు మరణ ధృవపత్రాలు – బొమ్మనపల్లి పంచాయతీ
# కార్యదర్శి సస్పెండ్



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 11: ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు తేదీలతో మరణ ధృవపత్రాలు జారీ చేసిన ఘటనలో బొమ్మనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. రమేష్ బాబును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

14 పేజీలో...

## ఆర్మూర్ పట్టణ నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి
# 7.5 కోట్ల నిధులు మంజూరు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర)

ఆర్మూర్ మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి. 7.5 కోట్ల నిధులు. మంజూరు చేయించిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి. కొత్త భవనానికి. నిధులు మంజూరు చేసిన. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గారికి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నగారికి ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి. మరియు ఇతర మంత్రులకు ప్రభుత్వ అధికారులకు. ఆర్మూర్ ప్రజల తరపున. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




## అటవీశాఖఅమరుల త్యాగాలకు
# ఘన నివాళి



**- మృతి చెందిన అడవి అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించిన జిల్లా డీఎఫ్ఓ.**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి:(విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 11 ఫారెస్ట్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 'ఫారెస్ట్ అమరవీరుల స్థూపం' వద్ద జిల్లా డీఎఫ్ఓ అచ్చంపేట అమ్రాబాద్ ఎఫ్డిఓలతో పాటు పలువురు అటవీ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.

13 పేజీలో...

# అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..

**■ముళ్ళ పొదలతో కుసంగి దన్నారం రోడ్డు**

**■ముళ్ళ పొదల మధ్య ప్రయాణం.. ■ ప్రమాదాల బాటగా కుసంగి దన్నారం రోడ్డు**

టేక్మాల్ సెప్టెంబర్ 11: (విజన్ ఆంధ్ర) ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు

టేక్మాల్ మండలం కుసంగి నుంచి దన్నారం వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అంచుల వరకు ముళ్ల పొదలు



విస్తరించడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడం కష్టంగా మారింది.

8 పేజీలో...

## కోడలిపై మామ
# గొడ్డలితో దాడి



**- తలపై తీవ్ర గాయాలు.. కర్నూలు హాస్పటల్ కు తరలింపు**

10 పేజీలో...

# పదోన్నతితో బాధ్యత మరింత పెరిగింది

**■ ఏఎస్ఐగా హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ సలామ్‌కు పదోన్నతి**

**■ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానం**

**■ కొత్త బాధ్యతల్లోనూ సమర్థంగా రాణించాలని ఆకాంక్ష**

జీడిమెట్ల, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్రా): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న అబ్దుల్ సలామ్‌కు అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు.

పోలీస్‌స్టేషన్ సిబ్బంది అబ్దుల్ సలామ్‌ను అభినందించి, పదోన్నతితో కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణను సిబ్బంది



ఈ సందర్భంగా కొనియాడారు.

అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా కొత్త బాధ్యతల్లోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్‌హెచ్‌ఓ, సిబ్బంది ఆకాంక్షించారు. పదోన్నతి సందర్భంగా సహచర పోలీసు సిబ్బంది అభినందనలు తెలుపడంతో పోలీస్‌స్టేషన్‌లో ఆత్మీయ వాతావరణం నెలకొంది.

# ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ డిఈ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని విద్యుత్ డిఈ కార్యాలయం ఎదుట శుక్రవారం రోజున మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన రైతులు గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మహమ్మదాపూర్ గ్రామానికి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు అయిందని కానీ ఏఈ నిర్లక్ష్యంతో గ్రామంలో ఏర్పాటు చేయడం లేదని దీంతో గ్రామంలో తరచు విద్యుత్ సమస్యలు అంతారాయం కలుగుతుందని రైతులు తెలిపారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న లైన్ ఇన్స్పెక్టర్ పట్టించుకోవడంలేదని, డబ్బులు అడుగుతున్నారని, రైతులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని రైతులు ఆరోపించారు. గ్రామంలో కరెంటు స్తంభాలు పాతి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంలేదని వాపోయారు. దీంతో విసుకు చెందిన రైతులు డిఈ కార్యాలయం కూడా ధర్నా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మహమ్మదాపూర్ గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ సమస్యలకు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్దిపడిగే వెంకటరెడ్డి, టౌతు వెంకటయ్య, మోకాళ్ళ మాధవరెడ్డి, బద్దిపడిగే తిరుపతి రెడ్డి, బైరి సంపత్, సుంకరి సదానందం,ఐలేని రాంరెడ్డి, ఐలేని రాజిరెడ్డి, రమేష్,తౌడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు శుభవార్త..

**నిధులపై వెసులుబాటు,గ్రామ పంచాయతీల ఖాతాల్లోకే నేరుగా ఆదాయం..అభివృద్ధికి మరింత సులభతరం,ప్రభుత్వ నిర్ణయంపై మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతుల హర్షం**



భూపాలపల్లి సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర ) తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంచి శుభవార్తను అందించిందని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సర్పంచ్ దంపతులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలో జమ చేయకుండా నేరుగా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ..పంచాయతీ రాజ్ చట్టం-2018 సవరణ బిల్లును అసెంబ్లీ ఆవెూదించడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు పంచాయతీల ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేసిన అనంతరం అవసరాలకు నిధులు డ్రా చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. తాజా నిర్ణయంతో గ్రామసభ తీర్మానం మేరకు నిధులను వినియోగించుకునే అవకాశం ఏర్పడటం వల్ల స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని తెలిపారు. పంచాయతీలకు వచ్చే ప్రతి రూపాయి గ్రామాల అభివృద్ధికే ఉపయోగపడేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఇది మరింత ఉపయోగకరంగా మారుతుందన్నారు.

# రేగొండలో బిఆర్ఎస్ కువ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా..



భూపాలపల్లి సెప్టెంబర్ 10,రేగొండ (విజన్ ఆంధ్ర ): తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు ను అమర్యాదపూర్వకంగా మాట్లాడిన టీఆర్ఎస్ నాయకులకు నిరసనగా రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో పరకాల- భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఇందిరమ్మ కూడలిలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నం రవి మాట్లాడుతూ దళితులు అంటే గిట్టని టీఆర్ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న దళిత బిడ్డను నిండు అసెంబ్లీలో అవమానకరంగా అవహేళనగా మాట్లాడిన దానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికైనా టీఆర్ఎస్ నాయకులు గుర్తుపెట్టుకొని దళితులను అవమానపరచకుండా తెలంగాణ సమాజంలో అందరూ ఒకటేనని గుర్తించి అన్ని కులాలు , మతాలు వర్గాలు ఒకటిగా కలిసికట్టుగా తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ జంగిటి సుధాకర్, రేగొండ మాజీ ఎంపీటీసీ మైస సుమలత బిక్షపతి,రేగొండ, తిరుమలగిరి, రాయపల్లి గ్రామ సర్పంచులు మౌనిక అంజి, చల్లగురుగుల సుదర్శన్,జిల్లా నాయకులు కోలేపాక సాంబయ్య, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి నాయకులు కోసరి నరేందర్,ఎడ్ల మల్లారెడ్డి, పన్నాటి శ్రీను, నిమ్మల విజేందర్,వివిధ గ్రామాల కార్యకర్తలు, యూత్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాల బాటలో ముందుకు సాగుదాం

- **నేడు ప్రగతినగర్‌లో రెండో వర్ధంతి సభ**
- **ప్రజా ఉద్యమాలకు ఆయన సేవలు చిరస్మరణీయం**
- **సభను విజయవంతం చేయాలని సీపీఎం బాచుపల్లి మండల కమిటీ పిలుపు**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిల భారత పూర్వ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం బాచుపల్లి మండల కమిటీ పిలుపునిచ్చింది. సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సభను శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సీపీఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకట్రామయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలకు మార్గదర్శిగా, కమ్యూనిస్టు ఉద్యమానికి స్ఫూర్తిదాయక నాయకుడిగా సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన సాగించిన పోరాట స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు ప్రముఖుల హాజరు వర్ధంతి సభకు రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, సీపీఎం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వెంకట్రామయ్య తెలిపారు. సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం, ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన సేవలు, కమ్యూనిస్టు ఉద్యమానికి అందించిన మార్గదర్శకత్వంపై సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

**అధిక సంఖ్యలో తరలిరావాలి**

సీపీఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలని బాచుపల్లి మండల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆయన ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చింది.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు!

ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం!

# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**- ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి: వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు**



బెల్లంపల్లి, సెప్టెంబరు 11 విజన్ ఆంధ్ర వినాయక చవితి సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని వన్‌టౌన్ సీఐ కే. శ్రీనివాసరావు సూచించారు. ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.

విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం, మండపం ఎత్తు, ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలను నమోదు చేయాలని సూచించారు. మండప నిర్వాహకులు, కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామాలను కూడా నమోదు చేయాలన్నారు. వివరాల నమోదు కోసం policeportal.tspolice.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ఆన్‌లైన్ నమోదు విషయంలో ఇబ్బందులు ఎదురైతే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

వినాయక ఉత్సవాలను పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ 24 గంటలు అందుబాటులో ఉంటుందని, అవసరమైతే వెంటనే 100 లేదా 112కు సమాచారం అందించాలని సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

# ఆలయ భూముల అన్యాక్రాంతం..

- అమ్మాపురం లో ఆలయ భూములు రీ సర్వే చేయాలి.
- సర్వే నెంబర్ 7,'9 , లో
- అధికారులు తక్షణ చర్యలు తీసు కోవాలి.



తొర్రూర్ డివిజన్ సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం అమ్మాపురంలో శుక్రవారం నిర్వహించిన వివిజిరాం గ్రామ సభలో ప్రజలు ఆలయ భూముల రక్షణ కోసం ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ఆలయ భూములు కబ్జాకు గురయ్యాని స్థానికులు ధ్వజమెత్తారు. దేవాదాయశాఖతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల సర్వే చేయించినప్పటికీ సర్వేలో లోపాలు ఉన్నాయని స్థానికులుఅనుమానంవ్యక్తం,చేస్తున్నారు.స్థానికుల వివరాల ప్రకారం... గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భూమి నుంచి స్థానిక గ్రానైట్ క్వారీ కి లీజు నిమిత్తం ఆలయ భూమి ని అమ్ముకున్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఇటీవల వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిని సర్వే చేయించారు. కానీ ఈ సర్వేలో లోపాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో ఏళ్ల చరిత్ర గల శ్రీ రాముని గుట్ట భూములు సర్వేనెంబర్ 7, 9 లోని భూములు కూడా అక్రమణకు గురయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.. ప్రభుత్వం తక్షణమే స్పందించి శ్రీ సీతా రామచంద్ర స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేయించి ఆలయ భూములు కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనకు చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ , దేవాదాయ శాఖ అధికారులు గ్రామ ప్రజల ఆందోళన ను భూములను సర్వే చేయించాలని, నిజా నిజాలు బయటికి తీయాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆదివాసీ సంప్రదాయానికి ప్రతీక.. బెడగా పండుగ!

- సాంగ్వి భోజ్జుగూడలో ఘనంగా వేడుకలు
- ఆచార వ్యవహారాలతో పూర్వీకుల సంప్రదాయాలకు కొనసాగింపు

గాదిగూడ, సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర): మండలంలోని సాంగ్వి భోజ్జుగూడ గ్రామంలో ఆదివాసులు బెడగా పండుగను సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు.పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలను పాటిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామంలో పండుగ సందడి నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ పటేల్ జంగ్నక్ లక్ష్మన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆత్రం అమృత్ రావ్, జంగ్నక్ యస్వంత్ రావ్ దేవారి, హేరేకుంరా హనుమంత్ రావ్, హేరేకుంరా దేవురావ్, రామారావ్, లక్ష్మన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం

### మండల సభలో ప్రత్యేక అధికారి వెల్లడి

కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తున్నదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడ్డూరి బాబు అధ్యక్షత వహించగా, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ హాజరు కాగా ముఖ్య అతిథిగా డి ఆర్ డి ఓ బాలకృష్ణ పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరా తదితర అంశాలలో సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలతో పాటు తక్షణంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని కోరారు. పలు గ్రామాలకు సంబంధించిన సర్పంచులు ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనం స్థలాల పరిశీలన

బోధన్, సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని వినాయక విగ్రహాల నిమజ్జనం స్థలాలను మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్ లతో కలిసి ఆర్డీఓ విజయకుమారి శుక్రవారం పరిశీలించారు. ముందుగా నిమజ్జనం ఏర్పాట్లపై గణేష్ ఉత్సవాల శాంతి కమిటీ సమావేశంలో భాగంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఎక్సైజ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పసుపు వాగు, శక్కరనగర్ వినాయకుల బావి, జూనియర్ కళాశాల మైదానంలో గల వినాయకుల బావి లను పరిశీలించి అక్కడ చేపట్టావల్సిన ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలు వేసి ఏడాది గడిచినా పనులు ప్రారంభం కాలేదు





- మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి ఆగ్రహం

కోహెడ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 11: శిలాఫలకాలు వేసి ఏడాది గడుస్తున్నా అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తీరును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం కోహెడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంతో ఆర్భాటంగా శిలాఫలకాలు వేసి ప్రజలకు హామీలు ఇచ్చారని,అయితే సంవత్సరం గడిచినా అనేక పనులు నేటికీ ప్రారంభం కాలేదని ఆరోపించారు.కోహెడ మండలంలోని పలు గ్రామాల్లో శిలాఫలకాలు మాత్రమే కనిపిస్తున్నాయని,పనులు మాత్రం ఎక్కడికక్కడ నిలిచిపోయాయని అన్నారు.ముఖ్యంగా కాచాపూర్--పందిళ్ల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు తారు రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసి చాలా కాలం గడిచినా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని భీంరెడ్డి రాజిరెడ్డి అన్నారు.పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయంలో ఆరు గ్యారెంటీలపై సంతకాలు చేసి,దేవుడి సన్నిధిలో హామీలు ఇచ్చినందుకు ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేశారని గుర్తుచేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంతో పాటు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కోహెడ మండలంలోని అన్ని గ్రామాల్లో శిలాఫలకాల వద్ద సంవత్సరీకం (వర్ధంతి) నిర్వహించి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని భీంరెడ్డి రాజిరెడ్డి హెచ్చరించారు.ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం,మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి పెండింగ్ పనులకు శ్రీకారం చుట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులు అవుతున్నాయా..?

- అసలు పాలకవర్గం ఉందా..?
- అధికారులు పనులు చేస్తున్నారా..?
- సంచలన కామెంట్ చేసిన చైర్ పర్సన్ సంధ్యారాణి



మందమర్రి, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లిలో అభివృద్ధి పనులు అవుతున్నాయా..? అసలు పాలకవర్గం అనేది ఉందా..? ఉ ంటే అధికారులు పనులు చేస్తున్నారా..? నాకైతే డౌట్ ఉందని అంటూ సంచలన కామెంట్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. అయితే వినాయక చవితి సందర్భంగా మున్సిపాలిటీ,పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సింగరేణి ఆర్కేసిఓఏ క్లబ్ వేదిక నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పట్టణ ఎస్సై జాడి శ్రీధర్,క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ ముందే చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేసింది. అక్కడికి వచ్చిన మండపాల నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే మండపాల వద్ద (పిచ్చి మొక్కలు తొలగించడం) పారిశుద్ధ్య పనులు మున్సిపాలిటీ తరపున చేపట్టడం లేదంటూ విన్నవించుకున్నారు. అయితే సిబ్బంది కొరత కారణంగా వార్డుల్లో చేపట్టే పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలుగుతుందని,ఉన్న తక్కువ సిబ్బందితో మండపాల వద్ద పనులు చేయించడం కష్టమవుతుందని క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ తెలిపారు. వాస్తవంగా గణేష్ మండపాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ఉన్నత అధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని 'విజన్ ఆంధ్ర' ప్రతినిధితో కమిషనర్ చెప్పారు. మండపాల వద్ద అవసరమైతే నిత్యం బ్లీచింగ్,ఫాగింగ్ చేయిస్తూ పేరుకుపోయిన చెత్తను సిబ్బంది సహాయంతో తరలిస్తామన్నారు.



# లింగంపల్లిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**- లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన గ్రామ ప్రజాప్రతినిధులు**

చౌటకూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను గ్రామ ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి. రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ రాయితీపై నిత్యావసర సరుకులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సీహెచ్. ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

బోధన్, సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర) : నేడు రెండవ శనివారం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ లో భాగంగా 33/11 కె.వి.బోధన్ సబ్ స్టేషన్ పరిధి, బోధన్ పట్టణంలోని అన్ని కాలనీలకు మధ్యాహ్నం 02 గంటల నుండి 03 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ నాయిని కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# బయన్నగుట్టలో కాలభైరవ స్వామిని దర్శించుకున్న బీజేపీ నాయకులు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 11 : సిద్దిపేట జిల్లా ఉమ్మాపూర్ గ్రామంలోని బయన్నగుట్టలో స్వయంభువుగా వెలిసిన శ్రీ కాలభైరవ స్వామిని బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ నాయకులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్య అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండి, రైతులందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. ఈ పూజ కార్యక్రమంలో అక్కన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,హుస్నాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్,అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి మడక రవికుమార్, తాగరపు లక్ష్మణ్,భూశంకర్, మురళి మోహన్,సాయి, ప్రశాంత్,బీజేవైఎం మండలఅధ్యక్షులు సాలెంద్ర తిరుపతి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణేష్‌ను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల

బైంసా : సెప్టెంబర్ 11 : విజన్ ఆంధ్ర : వినాయక చవితి సందర్భంగా మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాధ్య ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం కళాశాల ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రఘునాథ్ మాట్లాడుతూ మట్టి గణేష్ విగ్రహాలను పూజించడం ద్వారా సంప్రదాయాలను కాపాడటంతో పాటు జల కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డా. జె. ఓంప్రకాశ్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు మట్టి విగ్రహాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాలఉపాధ్యాయ లు విద్యార్థులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారంలో నిర్లక్ష్యం సహించేది లేదు !

**- గర్భిణులు, చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**- పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాల్సిందే**

**- లోపాలు తేలితే బాధ్యులపై చర్యలు తప్పవు**

లిలికుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర):లిలిగర్భిణులు, చిన్నారులు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సభ్యులు ఆనంద్, జ్యోతి శుక్రవారం మేడ్చల్–-మల్కాజిగిరి జిల్లాలో పర్యటించి పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, చౌకధరల దుకాణాలను తనిఖీ చేశారు.

చౌకధరల దుకాణాల్లో తనిఖీ

మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలో కీసర ఆర్డీవో వెంకట్‌రెడ్డి కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం మేడ్చల్‌లోని చౌకధరల దుకాణాలను కమిషన్ బృందం పరిశీలించింది. డీలర్ వద్ద ఉన్న నిల్వలు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. దుకాణాల వద్ద ఫిర్యాదుల పెట్టెలను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి, మండల తహసీల్దార్ల ఫోన్ నంబర్లను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రజలకు సన్నబియ్యం సక్రమంగా అందుతున్నాయా? డీలర్లు ఇబ్బందులు లేకుండా బియ్యం అందిస్తున్నారా? అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో గుడ్లపై ఆరా

కిష్టాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన కమిషన్ బృందం భోజనశాల, నిల్వ గదులను పరిశీలించింది. ఆహార పదార్థాల గడువు తేదీలను తనిఖీ చేసింది. నాణ్యమైన సన్నబియ్యాన్నే వంటకు వినియోగించాలని సూచించింది.



బియ్యం నాణ్యతలో లోపాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి మార్చుకోవాలని ఆదేశించింది. విద్యార్థులకు అందించిన ఉడికించిన గుడ్లను పరిశీలించిన కమిషన్ సభ్యులు వాటి రంగు మారడంపై ఆరా తీశారు. గుడ్లను సేకరించి ఆహార భద్రత అధికారులతో పరీక్షలు చేయించి, రంగు మారడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షల రిజిస్టర్లను పరిశీలించిన చైర్మన్.. రక్తహీనత ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన పౌష్టికాహారం అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారా? అని ఆరా తీసి సంబంధిత రికార్డులను పరిశీలించారు.

విద్యార్థులతో నేరుగా ముచ్చట


పదో తరగతి విద్యార్థులతో చైర్మన్, సభ్యులు నేరుగా మాట్లాడారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం, చిరుతిండి అందుతున్నాయా? తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే భయపడకుండా తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. నిర్భయంగా నిజాన్ని చెప్పే ధైర్యం ఉండాలని, అప్పుడే సమస్యలను సమర్థంగా ఎదుర్కొని భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించగలరని గోలి శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు.

భోజనం బాగోలేదంటూ విద్యార్థుల ఫిర్యాదు

దమ్మాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కమిషన్ బృందానికి అక్కడ విద్యార్థులు అధిక సంఖ్యలో ఇంటి నుంచి భోజనం తీసుకురావడం కనిపించింది. దీనిపై కారణం అడగగా.. పాఠశాలలో అందించే భోజనం సరిగా ఉండటం లేదని విద్యార్థులు తెలిపారు. దీనిపై కమిషన్ చైర్మన్, సభ్యులు ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంలో లోపాలు ఉంటే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాము మరోసారి పాఠశాలను సందర్శించి భోజన నాణ్యతను పరిశీలిస్తామని హెచ్చరించారు.

అంగన్‌వాడీల్లో పౌష్టికాహారంపై పరిశీలన

దమ్మాయిగూడ అంబేద్కర్‌నగర్, జవహర్‌నగర్, మల్కాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కమిషన్ బృందం సందర్శించింది. కేంద్రాల్లో ఉన్న చిన్నారుల సంఖ్య, హాజరవుతున్న గర్భిణుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, చిన్నారులకు సరిపడా పౌష్టికాహారం, గుడ్లు, పాలు అందుతున్నాయా? అని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజన మెనూను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. గర్భిణులు, పద్నాలుగేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం పొందడం చట్టబద్ధమైన హక్కు అని గోలి శ్రీనివాస్ తెలిపారు. ఈ హక్కు వారికి పూర్తిస్థాయిలో అందేలా చూడాల్సిన బాధ్యత కమిషన్‌పై ఉందన్నారు. ఎక్కడైనా పౌష్టికాహార పంపిణీలో లోపాలు, హక్కులకు భంగం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం కమిషన్ సభ్యులు తమ ఫోన్ నంబర్లను గర్భిణులకు అందజేశారు. ఈ పర్యటనలో నోడల్ అధికారి సాంబశివరావు, జిల్లా వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ సంక్షేమ అధికారులు ఝాన్సీరాణి, వినోద్‌కుమార్, పద్మజ, కాంతమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆనంద్, పౌరసరఫరాల అధికారులు సుగుణబాయి, శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.



# నంగునూరు సర్వసభ్య సమావేశంపై వివాదం

- సర్పంచుల బహిష్కరణతో సభ రసాభాస.. తిరిగి నిర్వహణపై ఫిర్యాదు
- సభ్యులు లేకుండానే సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారా...?
- నంగునూరు మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు మెజార్టీ సర్పంచుల ఫిర్యాదు

నంగునూరు, మండలం సెప్టెంబర్ 11 విజన్ ఆంధ్ర: నంగునూరు మండల సర్వసభ్య సమావేశాన్ని మెజార్టీ సభ్యులు బహిష్కరించిన అనంతరం, వారి గైర్హాజరీలోనే సమావేశాన్ని తిరిగి నిర్వహించారని ఆరోపిస్తూ మండలంలోని మెజార్టీ సర్పంచులు జిల్లా పరిషత్ సిద్దిపేట చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన మెజార్టీ సర్పంచులు, సభ్యులు సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి శివరంజని సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, త్వరలో మరో తేదీని ప్రకటిస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. అయితే మెజార్టీ సభ్యులు సమావేశం నుంచి వెళ్లిపోయిన అనంతరం, సభ్యులు లేకుండానే కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు అధికారుల ఆధ్వర్యంలో సమావేశాన్ని తిరిగి నిర్వహించారని వారు ఆరోపించారు. ఇది నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని, తమ హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశాన్ని సభ్యుల గైర్హాజరీలో తిరిగి నిర్వహించిన అధికారుల వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను మెజార్టీ సర్పంచులు కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీలకు శుభవార్త..నిధులపై వెసులుబాటు

**గ్రామ పంచాయతీల ఖాతాల్లోకే నేరుగా ఆదాయం..అభివృద్ధికి మరింత ఊతం.ప్రభుత్వ నిర్ణయం పై తిరుమలగిరి గ్రామ సర్పంచ్ చల్ల గురు గుల సుదర్శన్ హర్షం**

భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 11,రేగొండ( విజన్ ఆంధ్ర)తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంచి శుభవార్తను అందించిందని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ చల్ల గురుగుల సుదర్శన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సర్పంచ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలో జమ చేయకుండా నేరుగా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ..పంచాయతీ రాజ్ చట్టం-2018 సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు పంచాయతీల ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేసిన అనంతరం అవసరాలకు నిధులు డ్రా చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. తాజా నిర్ణయంతో గ్రామసభ తీర్మానం మేరకు నిధులను వినియోగించుకునే అవకాశం ఏర్పడటం వల్ల స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని తెలిపారు. పంచాయతీలకు వచ్చే ప్రతి రూపాయి గ్రామాల అభివృద్ధికే ఉపయోగపడేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఇది మరింత ఉపయోగకరంగా మారుతుందన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం....

భూపాలపల్లి సెప్టెంబర్ 11 రేగొండ( విజన్ ఆంధ్ర): ఉపాధ్యాయ దినోత్సవం--2026 సందర్భంగా కొత్తపల్లి గోరి మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ జి. సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కె. మాధవిలత, డీసీఈబీ సెక్రటరీ, జెడ్పీహెచ్ఎస్ జగ్గయ్యపేట ప్రధానోపాధ్యాయుడు ఓ. చంద్రశేఖర్, జెడ్పీహెచ్ఎస్ చిన్నకోడేపాక ప్రధానోపాధ్యాయురాలు ఛ. అనితాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాలల ప్రగతికి అంకితభావంతో సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. చిన్నకోడేపాక జెడ్పీహెచ్ఎస్కు చెందిన పీజీహెచ్ఎం ఛ. అనితాదేవి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పి. మోహన్, ఎస్ఏ (తెలుగు) కె. రమేష్, కొత్తపల్లి గోరి జెడ్పీహెచ్ఎస్కు చెందిన ఎస్ఏ (బయోలాజికల్ సైన్స్) ఎన్. కరుణశ్రీ, జగ్గయ్యపేట జెడ్పీహెచ్ఎస్కు చెందిన ఎస్ఏ (గణితం) పి. శిరీష, వెంకటేశ్వర్లపల్లి ఎంపీపీఎస్కు చెందిన ఎస్జీటీ వి. భాస్కర్, చెన్నాపూర్ ఎంపీయూపీఎస్కు చెందిన ఎస్జీటీ పి. రాణి, కొత్తపల్లి (కె) ఎంపీపీఎస్కు చెందిన ఎస్జీటీ ఎస్. అనిల్, స్కూల్ కాంప్లెక్స్ కొత్తపల్లి గోరికి చెందిన సీఆర్పీ ఆర్. సహదేవ్లను సన్మానించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో




ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పుతూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తి, ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. మండల విద్యాధికారి ఎస్. రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సహదేవ్, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# గంథాలయ సెస్ బకాయిలపై కొరడా !

- **ప్రతి నెల రూ.2 లక్షల చొప్పున బకాయిల చెల్లింపులు**
- **ఏప్రిల్ నుంచి జీహెచ్ఎంసీ సెస్ పెండింగ్‌పై ప్రత్యేక దృష్టి**
- **విద్యార్థులు, యువత కోసం పఠన గదుల ఏర్పాటుకు చర్యలు**

కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో గ్రంథాలయ సెస్ వసూళ్లను మరింత వేగవంతం చేయడంతో పాటు, వివిధ స్థానిక సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గ్రంథాలయ సెస్ వసూళ్లు, పెండింగ్ బకాయిలు, గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై ఆయన అధ్యక్షతన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పేరం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. బకాయిలకు నెలవారీ చెల్లింపులు: వివిధ మున్సిపాలిటీల వద్ద పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ బకాయిలను ప్రాధాన్యతతో చెల్లించాలని ఫైజన్ అహ్మద్ సూచించారు. ప్రతి మున్సిపాలిటీ నుంచి నెలకు రూ.2 లక్షల చొప్పున బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెస్ వసూళ్లు, బకాయిలు, చెల్లింపుల వివరాలను క్రమం తప్పకుండా జిల్లా గ్రంథాలయ సంస్థకు అందజేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ సెస్‌పై ప్రత్యేక దృష్టి:

గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నెలకు సుమారు రూ.5 లక్షల గ్రంథాలయ సెస్ అందేదని సమావేశంలో అధికారులు తెలిపారు. అయితే ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటి వరకు ఆ మొత్తాలు అందకపోవడంపై చర్చించారు. పెండింగ్ సెస్‌ను తక్షణమే విడుదల చేయాలని సంబంధిత అధికారులకు లేఖలు రాసి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. రూ.4 కోట్ల లక్ష్యాన్ని మించి వసూళ్లు : 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ.4 కోట్ల గ్రంథాలయ సెస్ వసూలు చేయాలని బడ్జెట్ లక్ష్యంగా నిర్ణయించగా, ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు వివిధ స్థానిక సంస్థల నుంచి రూ.5 కోట్లకు పైగా సెస్ వసూలైనట్లు సమావేశంలో వెల్లడించారు. మిగిలిన ఆర్థిక



సంవత్సరంలోనూ వసూళ్లను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాన్ని మించి సెస్ వసూలు చేయాలని సూచించారు. పఠన గదుల ఏర్పాటుకు చర్యలు:

విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా మున్సిపాలిటీల పరిధిలో పబ్లిక్ రీడింగ్ రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను కోరారు. చదువుకునేందుకు అనుకూల వాతావరణంతో పాటు వార్తాపత్రికలు, పోటీ పరీక్షల పుస్తకాలు, ఇతర ప్రాథమిక సదుపాయాలు కల్పించేందుకు స్థానిక సంస్థలు సహకరించాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్న గ్రంథాలయ పన్ను, సెస్ వివరాలను సేకరించేందుకు ఈ-సేవా అధికారులకు లేఖలు పంపేందుకు అవసరమైన ఫైలును సమర్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పేరం సురేష్ బాబును కోరారు. గ్రంథాలయ సెస్ ద్వారా వచ్చే ఆదాయం గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు, నూతన గ్రంథాలయ సేవల విస్తరణ, విద్యార్థులు, యువతకు అధ్యయన సదుపాయాల కల్పనకు ఉపయోగపడుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రంథాలయ సెస్ వసూళ్లు, పెండింగ్ బకాయిలు, చెల్లింపుల పురోగతిని ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించాలని సమావేశంలో నిర్ణయించారు. స్థానిక సంస్థలు జిల్లా గ్రంథాలయ సంస్థతో సమన్వయంతో పనిచేసి సెస్‌ను పూర్తిస్థాయిలో, సకాలంలో వసూలు చేయాలని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ సూచించారు.

# చౌటకూర్‌లో అగ్రికల్చర్ విద్యార్థులకు సేంద్రియ సాగుపై అవగాహన

## - సహజసిద్ధమైన బయో ఎన్‌పీకే తయారీని పరిశీలించిన వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు

చౌటకూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రంలో అగ్రికల్చర్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ సాగు విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ అరుణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేంద్రియ రైతు లక్ష్కారం భూపాల్ వ్యవసాయ పొలంలో సహజ సిద్ధమైన బయో ఎన్‌పీకే తయారీ విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు.
రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి సహజ వనరులను ఉపయోగించుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సేంద్రియ సాగులో నేల సారాన్ని కాపాడుకోవడం, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించే అవకాశాలపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బయో ఎన్‌పీకే తయారీ ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై పలు విషయాలను తెలుసుకున్నారు. సేంద్రియ సాగు విధానాలను రైతులు అవలంబించడం వల్ల భూమి ఆరోగ్యం, పంటల నాణ్యత మెరుగుపడటంతో పాటు ప్రజలకు సురక్షితమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రొఫెసర్ అరుణ, సేంద్రియ రైతు లక్ష్కారం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి టీకాపై అపోహలు వీడండి !



## బాలికల భవిష్యత్తుకు రక్షణ కల్పించండి !!

కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర):ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం పరిధిలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్ పీ వి టీకాపై ఉన్న అపోహలు, వాస్తవాలపై బాలికలకు అవగాహన కల్పించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్ పి వి టీకా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని, టీకా వల్ల సంతానోత్పత్తిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన 14 ఏళ్ల బాలికలకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ పి వి టీకా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన బాలికలందరూ టీకాను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డా. మౌనిక సూచించారు.
అదేవిధంగా కాటారం ట్రైబల్ బాయ్స్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. వంట శాల ను తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. మౌనిక, ఎం ఎల్ హెచ్ పి డా. ప్రియాంక, ఏ ఎన్ ఎం లు సుజాత, నాగరాణి, శ్యామల, లక్ష్మి, ఆశా కార్యకర్తలు సత్యమ్మ, లత, స్వరూపరాణి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, రమ, రజిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలపై సర్పంచుల ఆగ్రహం..

## మండల సమావేశం బహిష్కరణ



**నంగునూరు మండలం** సెప్టెంబర్ 11 విజన్ ఆంధ్ర: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపిస్తూ నంగునూరు మండలంలోని పలువురు సర్పంచులు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. ముఖ్యంగా గ్రామాల్లో తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తాగునీటి సరఫరా, వ్యవసాయ పనులు, ఇతర ప్రజా అవసరాలపై తీవ్ర ప్రభావం పడుతోందని సర్పంచులు పేర్కొన్నారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, గ్రామాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు, ఇతర ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో తమ నిరసనను తెలియజేసేందుకు మండల సర్వసభ్య సమావేశానికి హాజరై సమావేశాన్ని బహిష్కరించినట్లు సర్పంచులు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయడంతో పాటు, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పర్యావరణహిత మట్టి వినాయకుల తయారీ, పంపిణీ

## ప్రకృతితో మమేకం భారతీయ జీవన విధానం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 11సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం రోజున జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయకుల తయారీని మరియు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించడం మరియు పరిరక్షించడమే పండుగల వెనక ఉన్న అంతరార్థం అని తెలిపారు. పండుగలు ప్రకృతి వినాశనానికి కారణం కాకూడదని తెలుపుతూ కృత్రిమ రంగులతో మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకుల వల్ల జల కాలుష్యంతో పాటు జలచరాలకు ప్రమాదం వాటిల్లుతున్నదని తెలిపారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి నైనా దేవి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను విద్యార్థులు తయారు చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# కేజీబీవీ ఎస్ ఓ లపై చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి సెప్టెంబర్ 10 (విజన్ ఆంధ్ర ) రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ లల్లో మిగిలిన అన్ స్పెంట్ బడ్జెట్‌ను పాఠశాలల్లో ఉన్న రిపేర్స్ మరియు పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసుకోవాలని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఇదే అదునుగా భావించిన భూపాలపల్లి, టేకుమట్ల, రేగొండ, గణపురం, చిట్యాల, మొగుళ్లపల్లి, మహదేవ్ పూర్ కేజీబీవీ ఎస్ ఓ సమగ్ర శిక్ష అభియాన్ చైర్మన్ ఐన కలెక్టర్ మరియు డీ ఈ ఓ అనుమతి లేకుండా లక్షలాది రూపాయల నాసిరకం వస్తువులను హైదరాబాద్ లో కొన్ని షాపుల యజమానులతో కుమ్మక్కుఐ అధిక ధరలకు కొనుగోలు చేయడంతో పాటు కొన్ని బిల్లులని పాఠశాల అకౌంటెంట్ మీద మరియు వారి బంధు గణాల మీద్రగూరా లు చేసి తీవ్రమైన ఆర్థిక నేరలకు పాల్పడ్డారు. అలాగే డైట్ బిల్లులల్లో సైతం రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా పర్ కాపిట బిల్లులు అధికంగా తీసుకున్నారు. కావున ఈవిధంగా అక్రమాలకు పాల్పడిన కేజీబీవీ ఎస్ ఓ లను విధులనుంచి తొలగించి వారు అక్రమంగా తీసుకున్న ప్రభుత్వం ధనాన్ని రికవరీ చేయాలనీ సమాచార హక్కు చట్టం కార్యకర్త కుసుమ రామకృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేసారు.

# మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం

వెంకటాపురం సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర ):వినాయక చవితి సందర్భంగా నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం ములుగు జిల్లా,వెంకటాపురం మండల స్థాయి అధికారులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి .ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈసమావేశంలో నిమజ్జన ప్రదేశాల గుర్తింపు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, బారికేడింగ్, వైద్య మరియు అత్యవసర సేవలు, అలాగే నిమజ్జనం అనంతరం వ్యర్థాల తొలగింపు తదితర అంశాలపై సమీక్షించి, శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్ , మండల పంచాయతీ అధికారి. బొగ్గ నారాయణ. ఏఎస్సై బి పురుషోత్తం , లైన్ ఇన్స్పెక్టర్ ఫరీద్ ,మండల స్థాయి అధికారులు ,గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నక్షత్ర దీక్ష మాల విరమణకు భక్తుల సందడి

## కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో ఘనంగా ముగిసిన 27 రోజుల దీక్ష

భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి రోజును పురస్కరించుకుని నక్షత్ర దీక్ష చేపట్టిన స్వాముల మాల విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నక్షత్ర దీక్ష చేపట్టిన స్వాములు ఇరుముడి కట్టుకుని భక్తిశ్రద్ధలతో వీరన్నకొండను అధిరోహించి, ఇరుముడులను స్వామివారికి సమర్పించారు. అనంతరం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి మాల విరమణ చేశారు. కార్యక్రమంలో దీక్షా స్వాముల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. 27 రోజుల పాటు దీక్ష చేపట్టిన స్వాములకు, చివరి రోజు వచ్చిన భక్తులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంజుల దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# 19వ వార్డులో అభివృద్ధి బాట

## నూతన కాలువ, రోడ్డు పనులకు శ్రీకారం



బెల్లంపల్లి సెప్టెంబర్ 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి బస్తీ 19వ వార్డులో నూతన కాలువ, రోడ్డు నిర్మాణ పనులు కౌన్సిలర్ సిమ్రాన్ కలీం ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి నిధులతో చేపట్టనున్న పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, రమేష్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.

వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. నూతన కాలువ నిర్మాణంతో మురుగు, వర్షపు నీటి సమస్యలు తగ్గనున్నాయని, రోడ్డు నిర్మాణంతో రాకపోకలకు సౌకర్యం కలగనుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కౌన్సిలర్లు సల్ల కృష్ణవేణి, కాంపెల్లి రాజం, తిరుమలవాసు, దొంగల రాజుకుమార్, నిచ్చకోల వంశీకృష్ణ, తాండ్ర రామకృష్ణ, శంకర్‌సింగ్, పున్నం చందు, కొంకుల రామ్మూర్తి, ఇప్ప కుమార్, శ్రావణ్, ఈట రాకేష్, పీక లక్ష్మణ్, కంకటి శ్రీనివాస్, డీఈ సుమతి, ఏఈ నిఖిల్, కాంట్రాక్టర్ సాయికుమార్‌తో పాటు బస్తీ పెద్దలు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉప్పరగూడెంలో మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

చౌటకూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన లస్కర్ కమలమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ గొల్ల మల్లేశం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని సర్పంచ్ మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సలహాదారు శివకుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రను ధ్యానంతో మరియు మరణంతో పోల్చి అర్థం చేసుకుంటే ఎలా ఉంటుందో తెలుసుకుందాం.?

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 11 ( విజన్ ఆంధ్ర) నిద్ర అనేది మనిషి ప్రాథమిక అవసరాలలో ఒకటి మనిషి మనుగడకు ఆహారం ఎంత ముఖ్యమో నిద్ర కూడా అంతే ముఖ్యమైనది. ఆహారం శరీరానికి అవసరమైన పోషకాలను మాత్రమే అందిస్తుంది కానీ నిద్ర అలా కాదు. నిద్ర శరీరానికి విశ్రాంతిని మెదడుకు పునరుత్తేజాన్ని మనస్సుకు ప్రశాంతతను అందిస్తుంది.

రోజంతా మన శరీరం కండరాలు జీర్ణ వ్యవస్థ గుండె ఊపిరి తిత్తులు నాడీ వ్యవస్థల ద్వారా తన విధులను నిర్వహిస్తుంది. మెదడు నిరంతరం శరీరాన్ని నియంత్రిస్తుంది. మనసు ఇంద్రియాలతో అనుసంధానమై అనుక్షణం. ఈ మొత్తం వ్యవస్థకు ప్రకృతి ప్రసాదించిన సహజమైన విశ్రాంతి ప్రక్రియే నిద్ర అవస్థ. నిద్రను ధ్యానంతో మరియు మరణంతో పోల్చి అర్థం చేసుకుంటే నిద్రపైన ఒక స్పష్టమైన ఆధ్యాత్మిక అవగాహన ఏర్పడుతుంది. చూసేవారికి నిద్ర మరియు ధ్యానం ఒకే రకంగా అనిపిస్తాయి కానీ చేసే వానికి మధ్య ఉన్న భేదం అర్థమవుతుంది. నిద్రలో ఎరుక ఉండదు ధ్యానంలో ఎరుక ఉంటుంది అంటే ఎరుకలేని ధ్యానాన్ని నిద్ర అని పిలువవచ్చు ఎరుకతో కూడిన గాఢ నిద్రను ధ్యానంతో పోల్చవచ్చు.

ఇప్పుడు నిద్రకు మరణానికి ఉన్న భేదాన్ని పరిశీలిద్దాం. మరణిస్తే ఎలా ఉంటుంది అని ఆలోచిస్తే కలలు లేని గాఢ నిద్రలో ఉంటే ఎలా ఉంటుందో మరణిస్తే అలా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు అంటే తాత్కాలికమైన మరణాన్ని గాఢనిద్రతో పోల్చవచ్చు శాశ్వతమైన గాఢనిద్దాం మరణంగా భావించవచ్చు.

నిద్ర యొక్క స్వచ్ఛతను బట్టి నిద్రను అనేక రకాల గా అభివర్ణించవచ్చు. రోగనిద్ర భోగ నిద్ర నిజానిద్ర యోగనిద్ర నిద్రలేమి ఒక ఆరోగ్య సమస్యగా మారి మందుల సహాయంతో నిద్రపోతే దాన్ని రోగనిద్ర అంటాం. మెత్తటి పరుపు మెడపైన దిండు చల్లటి గది లాంటి సౌకర్యాలు ఉంటేనే నిద్రించడానికి భోగనిద్ర అంటారు. సహజంగా దేహం మెదడు మనసు అలసట పొందినప్పుడు అతి సహజంగా నిద్రలోకి ఉపక్రమిస్తే ఆ నిద్ర లేక స్వచ్ఛ నిద్ర అంటాం.

వీటి అన్నిటి కంటే ఉత్తమమైనది యోగనిద్ర యోగ సంప్రదాయంలో చెప్పబడే యోగనిద్ర చాలా ప్రత్యేకమైనది. ధ్యాన అనుభవం ఉన్నవారికి మాత్రమే యోగనిద్ర అనుభవం సాధ్య మవుతుంది. ఆత్మానుభూతికి అతి దగ్గరగా తీసుకుని వెళ్ళే ఆధ్యాత్మిక ప్రక్రియే యోగనిద్ర.

యోగనిద్ర అంటే శరీరాన్ని, మెదడుని మనసుని. సంపూర్ణ విశ్రాంతి స్థితిలో ఉంచుతూ అంతర్గా ఎరుక రూపంలో ఉన్న ఆత్మస్థితిని కొనసాగించే ఒక సాధన. అందువల్ల సాధారణ. నిద్ర శరీరానికి మెదడుకు. మనసుకు విశ్రాంతిని ఇస్తే యోగనిద్ర ఆత్మతో అనుసంధానమై విశ్రాంతి స్థితిలో ఉన్న శరీరం మనసులను మరింత లోతైన ప్రశాంతత వైపు తీసుకువెళ్ళే సాధన ఉపయోగపడుతుంది.

మనిషి జీవితాన్ని పరిశీలిస్తే. ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. మేల్కొన్న స్థితిలో మనం నిరంతరం నేను నాది నా పని నా కుటుంబం నా సమస్యలు అనే భావాలతో జీవిస్తుంటాం. కానీ గాఢ నిద్రలో ఈ భావాలన్నీ తాత్కాలికంగా కనుమరుగవుతాయి ధనవంతుడైన పేదవాడైన అధికారి అయినా సామాన్యుడైన పేరు ప్రతిష్ట బాధ్యతలు ఏవైనా గాఢ నిద్రలో వాటి జ్ఞానం ఉండదు. అయినప్పటికీ ఆ స్థితిలో ఒక ప్రశాంతత. ఉంటుంది.

నిద్రను ప్రకృతి ప్రతిరోజు మనకు ఇచ్చే ఒక వరంగా చూడవచ్చు పగలు మనం ప్రపంచంలోకి ప్రయాణిస్తాం రాత్రి మనలోకి మనం వెని తిరుగుతాం పగలు శక్తిని వినియోగిస్తాం రాత్రి ఆ శక్తిని పునరుద్ధరించుకుంటాం.

అందుకే ఆరోగ్యకరమైన జీవితానికి మూడు విషయాలు ముఖ్యమైనవి.

సరియైన ఆహారం శరీరాన్ని పోషిస్తుంది సరియైన నిద్ర జీవ శక్తిని పునరుద్ధరిస్తుంది. సరియైన ధ్యానం మనస్సును ప్రశాంత పరిచి అంతర్ముఖం చేస్తుంది.

ఈ మూడింటి మధ్య సమతుల్యత ఏర్పడినప్పుడు శరీరంలో ఆరోగ్యం మనసులో ప్రశాంతత. బుద్ధిలో స్పష్టిత జీవితంలో ఉత్సాహం పెరు నుగుతాయి.

అందుకే నిద్రను సమయం వృధా చేసే ప్రక్రియ కాకుండా మరుసటి రోజున సమర్థంగా జీవించడానికి ప్రకృతి మనకు ఇచ్చిన సహజమైన పునర్జీవన సాధన గా భావించాలి..

# ధాన్యం కినుగోలు ప్రక్రియను ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి




## - సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సెప్టెంబర్ 11 ( విజన్ ఆంధ్ర ) కలెక్టర్ కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, ఎస్ డబ్ల్యూసి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలు, గోదాములు, రైస్ మిల్లులు, రవాణా, గన్నీ బ్యాగులు తదితర అంశాలపై శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభానికి ముందే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సమస్యలకు తావులేకుండా కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన స్టోరేజ్ స్థలాన్ని ముందుగానే సిద్ధం చేయాలిధాన్యం సేకరణ అనంతరం నిల్వ చేసేందుకు అవసరమైన స్టోరేజ్ స్పేస్‌ను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గోదాములు, రైస్ మిల్లుల సామర్థ్యాన్ని పరిశీలించి గతంలో ఎదురైన సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. సేకరించిన ధాన్యం నిల్వలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. రవాణా వాహనాలు అందుబాటులో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు అవసరమైన సంఖ్యలో లారీలు, రవాణా వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా ప్రక్రియలో జాప్యం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అన్ని రవాణా వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలోకి తీసుకురావడంతో పాటు, వాహనాల ఫిట్‌నెస్‌ను ముందుగానే పరిశీలించి, జిపిఎస్ ఏర్పాటుతో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం ప్యాకింగ్‌కు అవసరమైన గన్నీ బ్యాగుల లభ్యతపై ముందస్తు అంచనాలు రూపొందించి, మిల్లులు, సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన గన్నీ బ్యాగుల సంఖ్యకు సంబంధించి రీకన్సిలేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సేకరణ ప్రారంభమయ్యే నాటికి తగినంత నిల్వ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ నెలాఖరులోగా అన్ని కొనుగోలు కేంద్రాలను మ్యాపింగ్ చేయాలి జిల్లాలో ఏర్పాటు చేయనున్న అన్ని ప్రాథమిక ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాప్ ద్వారా ఈ నెలాఖరులోగా మ్యాపింగ్ చేసి, అవసరమైన సాంకేతిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం రైతులకు సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే పరిశీలించాలని సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం దిగుబడి, ప్రభుత్వ సేకరణకు వచ్చే ధాన్యం పరిమాణంపై సమగ్రంగా పరిశీలన చేసి స్పష్టమైన నివేదిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అంచనా వేసిన మొత్తం ధాన్యం ఉత్పత్తి, ప్రభుత్వ సేకరణకు లక్ష్యంగా నిర్ణయించిన పరిమాణం మధ్య స్పష్టత ఉండేలా రీకన్సిలేషన్ నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా కొనుగోలు కేంద్రాలు, గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు, నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంచడంతో పాటు, ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.

రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, కొనుగోలు కేంద్రాల వద్ద అనవసర నిరీక్షణకు తావులేకుండా వేగవంతమైన కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ధాన్యం సేకరణకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల డిఎం రాములు, సహకార అధికారి వాల్య నాయక్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డబ్ల్యూసి ఆర్ ఎం దీపిక, అదనపు డిఆర్డీఏ చౌహాన్, ఏఎంబిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్‌లో చెత్త సేకరణకు డబ్బాల పంపిణీ




లోకేశ్వరం :సెప్టెంబర్ 11:విజన్ ఆంధ్ర : అబ్దుల్లాపూర్: గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చెత్తను సక్రమంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యర్థాలను నిల్వ చేసుకునేందుకు డబ్బాలను పంపిణీ చేశారు. తడి చెత్త, పొడి చెత్త, పారిశుధ్య వ్యర్థాలతో పాటు ఇతర అవసరమైన వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిల్వ చేసుకునేలా ఈ డబ్బాలను అందజేశారు.ఈసందర్భంగా గ్రామ ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంబంధిత డబ్బాల్లోనే వేయాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దడిగ జయలలిత, ఉప సర్పంచ్ సాయినాథ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, వార్డు సభ్యులు శ్రీకాంత్, లింగారెడ్డి, సాయినాథ్, సుదర్శన్తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామసభలతోనే గ్రామ సమస్యలకు పరిష్కారం

- గ్రామసభలలో ప్రజలు పాల్గొని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలి

-- నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ

-- వార్డులల్లో పలు సమస్యలపై చర్చ

-- నందిగామలో వీబీజీ రామ్‌జీ గ్రామసభ నిర్వహణ




నందిగామ:సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర న్యూస్); గ్రామ సమస్యలు గ్రామసభలతోనే పరిష్కారం అవుతాయని,గ్రామప్రజలు ప్రతి ఒక్కరూ గ్రామసభలో పాల్గొని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మండల కేంద్రమైనా నందిగామ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వీబీజీ రామ్‌జీ గ్రామసభకు సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై గ్రామీణాభివృద్ధి,ఉపాధి హామీ పతకాలు,నీటి సంరక్షణ,పంచాయతీ పరిధిలోని వార్డుల్లో సమస్యలపై,తదితర అంశాలపై ప్రజాప్రతినిధుల తో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వికసిత్ భారత్,వీబీజీ రామ్‌జీ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు.వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా సుమారు 318 రకాల పనులు చేపట్టవచ్చని తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి సమస్య ఏర్పడే అవకాశాలున్నందున ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకువాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,అగ్గి మమత సురేష్ గౌడ్,దార సురేష్, చించేటి లత శివకుమార్ గౌడ్,శివగళ్ల ప్రవీణ్, శివగళ్ల సురేష్,బొమ్మగళ్ల నర్సింహ,కుమ్మరి శ్రీలత సురేష్,కిట్టు ముదిరాజ్,గంగిశెట్టి సరిత మురళి, లింగం నాయక్,సుమలత నర్సింహ,పిఏసీఎస్ చైర్మన్ కుందారపు వెంకట్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ చాకలి నర్సింహ,నాయకులు చించేటి కృష్ణ గౌడ్,రహమత్ అలీ,చెన్నగాళ్ల శ్రావణ్,మహిళ సంఘ సభ్యులు, అంగన్వాడీ వర్కర్స్,పంచాయతీ సిభంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..

ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి ఇరువైపులా పెరిగిన పొదల కారణంగా ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు మరింత ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు వెళ్లే సూచిక బోర్డు లేక కూడా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

అధికారులు స్పందించి రహదారి ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను వెంటనే తొలగించి, ప్రయాణికులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# మండల వార్డుసభ్యుల ఫోరం అధ్యక్షున్ని ఎన్నిక

- అధ్యక్షులుగా శివగళ్ల సురేష్ ఏకగ్రీవ ఎన్నిక.

- ముఖ్యఅతిథిగా వార్డుసభ్యుల ఫోరం ఇంచార్జ్ గ్యారా సురేష్




నందిగామ:సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర న్యూస్) ; రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని విక్టరీ గ్రౌడ్ లో నిర్వహించిన మండల వార్డుసభ్యుల ఫోరం అధ్యక్ష పదవి ఎన్నిక కార్యక్రమం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశానుసారం జిల్లా వార్డుసభ్యుల ఫోరం ఇంచార్జ్ గ్యారా సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డుసభ్యుల ఫోరం మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన 7వ వార్డుసభ్యులు శివగళ్ల సురేష్ ను మండలంలోని 150 మంది వార్డుసభ్యుల సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా షాద్ నగర్ తాలూకా అధ్యక్షులుగా శ్రీకాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం,కట్న శివలింగం,సజీదా అనీఫ్,మహమ్మద్ కలిద్,ప్రధాన కార్యదర్శి కోరే శ్రావణి రాజు, గుండాల శ్రీనివాస్,కార్యదర్శి కల్వకోలు శేఖర్ గౌడ్,ప్రచార కార్యదర్శి నర్సింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా వార్డుసభ్యుల ఫోరం కోఇంచార్జ్ మల్లేష,ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు సువర్ణ మురళి నాయక్,కేశంపేట మండల అధ్యక్షుడు సాయిరాం,జిల్లేడు చౌదరిగూడ రాజు నాయక్, ఫరూక్ నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ, ఫరూక్ నగర్ ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి,

మండలంలోని ఆయా మండల అధ్యక్షులు, మండలంలోని ఆయా గ్రామాల వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## శాంతి కమిటీ సమావేశంలో ముధోల్ సీఐ సూచనలు



ముధోల్, సెప్టెంబర్ 11: రాబోయే గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ముధోల్ సీఐ సూచించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ముధోల్ లోని జీఎం గార్డెన్‌లోని శాంతి కమిటీసమావేశాని నిర్వహించడం

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి, ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో పాటు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిసూచించారు. ప్రతి గణేష్ మండపం నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

గణేష్ మండపాలఏర్పాటు, విద్యుత్ వినియోగం, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలనిఅధికారులు సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.అలాగే గణేష్ నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వివిధ గ్రామాల నుంచి వచ్చే గణేష్ విగ్రహాల ఊరేగింపులు సజావుగా జరిగేలా నిర్వాహకులు అధికారులతో సమన్వయం చేసుకోవాలనిసూచించారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రతి గ్రామంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా గ్రామ సర్పంచులు, మండపాల నిర్వాహకులు, ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని అధికారులు కోరారు. మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసిమెలిసి పండుగనువిజయవంతంగా నిర్వహించాలని సూచించారు.గణేష్ఉత్సవాల సందర్భంగాయువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి వివాదాలకు, గొడవలకు అవకాశం ఇవ్వకుండా పండుగ వాతావరణాన్ని కాపాడాలని అధికారులు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో ముధోల్ మండలంలోని వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ సర్పంచులు తమ అభిప్రాయాలను అధికారులతో పంచుకున్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగానికి పూర్తిగా సహకరిస్తామనివారు తెలిపారు.

గణేష్ ఉత్సవాలుప్రజలందరి భాగస్వామ్యంతో ప్రశాంతంగా, సంతోషకర వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలనిఅధికారులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో ముధోల్ సీఐతో పాటు ఎస్ఐ, ఎంపీడీఓ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ ముధోల్ సర్పంచ్ వీడీసీ అధ్యక్షులు.తదితర అధికారులుహాజరయ్యారు. అలాగే ముధోల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ సర్పంచులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవళిక పట్టుదలకు.. డాక్టరేట్ తో పట్టాభిషేకం



బోథ్. సెప్టెంబర్ 11. (విజన్ ఆంధ్ర) చదువుకోవాలనే తపన, శ్రమించే తత్వం ఉంటే పేదరికం, పెళ్ళి, పిల్లలు, కుటుంబ బాధ్యతలు చదువుకు అడ్డు కావని నిరూపించారు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన గొల్లపల్లి ప్రవళిక. హైదారాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఈ నెల 8 న నిర్వహించిన డాక్టరేట్ పట్టాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ సంస్థ చైర్మన్ డాక్టర్. కృష్ణా ఎల్లా ల చేతుల మీదుగా గొల్లపల్లి ప్రవళిక డాక్టరేట్ పట్టా ను అందుకున్నారు. ప్రవళిక ఉస్మానియా యూనివర్సిటీలోని వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ ఏ. సబితా రాణి దగ్గర "పైటోకెమికల్స్ అనాలిసిస్ బయో ఎవాల్యూషన్ ఆఫ్ యాంటీ మైక్రోబియల్ అండ్ పార్మలాజికల్ ప్రఫార్టిస్ ఆఫ్ ప్రైమ్నా టొమెంటోసా వీల్డ్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

విద్యాభ్యాసమంత ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే

జగదీశ్వరా చారి, జమునా దంపతుల కుమార్తైన ప్రవళిక చిన్నతనం నుండే చదువుల్లో ప్రతిభ చూపారు. ప్రాథమిక విద్యాభ్యాసంను ఇచ్చోడ మండలంలోని అడేగామ- కే లోని తన అమ్మమ్మా దగ్గర ఉంటూ పూర్తి చేసుకున్న ప్రవళిక 10 వ తరగతిని ఇచ్చోడ లోని ప్రభుత్వ పాఠశాల లో పూర్తి చేసుకుంది. ఇంటర్ మీడియట్ ను ఇచ్చోడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పూర్తిచేసుకుంది. డిగ్రీ ని ఆదిలాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో పూర్తిచేసుకున్న ప్రవళిక వృక్ష శాస్త్రం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ను హైదారాబాద్ లోని కోటి ఉమెన్స్ లో పూర్తి చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో ఉపాధ్యాయ శిక్షణను వికారాబాద్ లో పూర్తి చేసుకున్నారు. ప్రాథమిక విద్యనుండి ఉన్నత విద్యా వరకు అన్ని కూడా ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పూర్తిచేసున్నారు.

– ఒక పక్కా ఉద్యోగం – మరో పక్కా ఉన్నత చదువు

పోస్ట్ గ్రాడ్యుయేషన్ తో పాటు ఉపాధ్యాయ విద్యను పూర్తి చేసుకున్న ప్రవళిక కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో 2018 లో మొదటి సారిగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని కేజీబీవి లో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలుగా చేరింది. అనంతరం 2020లో సాధారణ బదిలీలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని కేజీబీవి కి బదిలీ కాగా ప్రస్తుతం అక్కడే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భర్త యాదగిరి ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుండగా ఇద్దరు ఆడపిల్లలతో ఒక పక్కా కుటుంబ బాధ్యతలు మరో పక్కా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూనే ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్న ప్రవళిక జీవితం నేటి యువతి యువకులకు ఎంతో స్పూర్తిదాయకం.

# విద్యుత్ పొదుపే.. నిరంతర సరఫరాకు మార్గం

- వర్షాభావంతో తగ్గిన జలవిద్యుత్ ఉత్పత్తి
- నాగార్జునసాగర్, జూరాలలో పడిపోయిన నీటి నిల్వలు
- పెరుగుతున్న డిమాండ్‌తో విద్యుత్ పంపిణీ వ్యవస్థపై ఒత్తిడి
- అనవసర వినియోగాన్ని తగ్గించాలి: మేడ్చల్ డివిజనల్ ఇంజనీర్ పోతురాజు జాన్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయి. ఫలితంగా జలవిద్యుత్ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడింది. నాగార్జునసాగర్, జూరాల తదితర ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడం తో విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పడిపోయిందని మేడ్చల్ డివిజనల్ ఇంజనీర్ పోతురాజు జాన్ తెలిపారు. ప్రస్తుతం ఒకవైపు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడం, మరోవైపు విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతుండటంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థపై అదనపు భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు విద్యుత్ వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

అవసరం లేని వినియోగానికి స్వస్తి

ఇళ్లలో, కార్యాలయాల్లో అవసరం లేని సమయంలో దీపాలు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలని పోతురాజు జాన్ సూచించారు. విద్యుత్‌ను పొదుపు చేయడం ప్రతి వినియోగదారుడి బాధ్యతగా భావించాలని కోరారు. ముఖ్యంగా అధిక విద్యుత్ వినియోగం జరిగే సమయాల్లో అనవసర పరికరాలను వినియోగించకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల సహకారమే కీలకం

ప్రస్తుత పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకుని విద్యుత్ పొదుపునకు సహకరిస్తే సరఫరాపై ఏర్పడుతున్న ఒత్తిడిని కొంత మేర తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుంచి విద్యుత్ పొదుపు ప్రారంభమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మొత్తంలో విద్యుత్‌ను ఆదా చేయవచ్చన్నారు.

# ఆలయ అభివృద్ధికి భక్తుల విరాలాల వెల్లువ

బాల్కొండ(నిజామాబాదు)విజన్ ఆంధ్ర (ఆర్. సి)సెప్టెంబర్ 11:- "అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అంద మైన అల్లకుండ, వల్లకొండ, ఏ బాల్కొండ)లో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత 524 సంవత్సరాల పూర్వం నుండే నిత్య నైవేద్య పూజలు అందుకుంటూ ఉందని ఆలయ అభివృద్ధి పనులకు భక్తుల ఆర్థిక సహాయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆలయ సేవకులు బి. కృష్ణ రావు జోషి తెలిపారు.

ఉచిత కరెంటు బిల్లు ... ఆలయానికి ప్రతి నెల కరెంటు బిల్లును నిజామాబాద్ లోని కోటగల్లీ లోని పోలకొండ లక్ష్మణ్ కుటుంబం వారిచే 2005 నుండి ఈ రోజు వరకు చెల్లిస్తున్నారని ఆలయ సెవకులు బ్రాహ్మ రౌతు గంగాధర్ తెలిపారు. మార్చ్ 2025 నుండి జూన్ 2026 వరకు (16 నెలలకు సంబందించిన) ఆలయం కరెంట్ బిల్లు రూ, 1035/-అందజేశారని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు వివరించారు. స్లీపర్ నెల జీతం 2005 నుండి ఆలయం ప్రాంగణం శుభ్రం చేయడానికి స్వీపర్ నెల నెలా వేతనశీలో కొంత మొత్తన్ని బాల్కొండ కు చెందిన నిజామాబాదు లో ఉంటున్న బి.చంద్రశేఖర్ (ఆర్. టి.సి)ఇస్తున్నారని ఆలయ సేవకులు నర్సింగ్ రావు వివరించారు.ఆలయంలో ద్వాజ స్థంభం నిర్మాణం కోసం జగిత్యాల కు చెందిన బి.పవన్ కుటుంబం, బాల్కొండల కు చెందిన మహిళ మండలి తో పాటు "నఖాష్ సంఘ -1 ద్వారా చేయించడంతో పాటు ఆలయంలో సింహ వాహనాల్ని బి. గంగా ధర్ (చౌదరి) బి.ఆర్. నర్సింగ్ రావు కుటుంబాల ద్వారా చేయించడం జరిగింది. ఆలయం ముందు భాగంలో భోజనశాల షెడ్డు నిర్మాణం 2019 నుండి 2021 వరకు వివిధ గ్రామాల నుండి భక్తులు ఇచ్చిన కానుకలతో షెడ్డు నిర్మించడం జరిగింది.అలాగే శ్రీ నిమిషాంబ దేవి ఆలయంలో అన్న దానం కొనసాగించా లని బి.ఆర్ నర్సింగ్ రావు నెత్రుత్వంలో 3-4- 2015 మొట్ట మొదటి ఏప్రిల్ నెల మొదటి శుక్రవారం అన్నదానము



నెల మొదటి శుక్రవారం

కళ్యాణ మండపం నిర్మాణ

జరిగిందని అయన వివ

ఆలయాన్ని సందర్శించి

తిరు మల తిరుపతి దే

ఆకేళ్ల విభీషణ శాస్త్రి క

ఆలయాన్ని 9-2-200

స్వయంగా వ్రాసి బుక్కు

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి పర్యటన బాల్కొండ లోని శ్రీ నిమిషాంబ దేవి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధిపతి డాక్టర్ రామనాథం గారు 24-07- 2023 రోజున సందర్శించి ఆలయ ప్రాముఖ్యతను తెలుసు కున్నారని నర్సింగ్ రావు వివరించారు.

ఈ ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణానికి ఆర్థిక సహాయం కోసం కానుకలను "శ్రీ నిమిష్బా దేవి టెంపుల్ డెవలప్‌మెంట్ సొసైటీ" ఖాతా నంబర్‌కు కానుకలు పంపాలి. 073710011109628 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా "బాల్కొండ" నిజామాబాద్ బ్రాంచ్

# ఆర్థిక సాయం అందజేత



దండేపల్లి 11(సూర్య) దండేపల్లి మండలంలోని లింగా పూర్, గ్రామంలో రజిత ఇటీవల తన కుమార్తెతో కలిసి బావిలోపడి , ఆత్మహత్య చేసుకోగా,మూడు3సంవత్సరాల బాబు అనాథగా మిగిలాడు, బాబు సంరక్షణకి పది వేల ఆర్థికసాయంగా అమ్మమ్మ తాతయ్య లకు, అలాగే తాళ్ళపేట గ్రామానికి చెందిన బత్తినిమహేశ్ కాలేయం చికిత్సకోసం,10,000 సహాయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర జి సి సి చైర్మెన్ కోట్నాక తిరుపతి, మాజీ ఎంపీ పి జాబు కాంతారావు, స్థానిక కాంగ్రెస్ నేత కంది సతీశ్,మామిడిపల్లి మాజీ సర్పంచ్ ఎల్తపు శ్రీనివాస్, అడయీ కాంతారావు,తదితరులు పాల్గొన్నారు,

## భూపాలపల్లిలో యువతను పట్టిపీడిస్తున్న మద్యం వ్యసనం, బ్రాండి షాప్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి

# యాదేచ్ఛగా మద్యం సరఫరా



భూపాలపల్లి సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి మున్సిపల్ ప్రాంతంలో మద్యం వినియోగం పెరుగుతుండటంతో యువతపై తీవ్ర ప్రభావం పడుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అనుమతులు లేని బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి నిబంధనలను పట్టించుకోకుండా మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో యువత మద్యానికి బానిసవుతున్నారని, కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గొడవలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మద్యం విక్రయాలపై అధికారులు కఠినంగా పర్యవేక్షణ చేపట్టి, అనధికారిక బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వార్డుల్లల్లో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. వృద్ధులు మహిళలు విద్యార్థులు గల్లీలో నడవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కు మంటూ భయపడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతను మద్యం వ్యసనం నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్**

లింగాపూర్ సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర )దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్ శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వద్దకు దళితులు వచ్చారని వాళ్లు వచ్చిన ప్రదేశాలను పసుపు నీళ్లతో శుద్ధి చేయాలని బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల తో శుద్ధి చేశామని దళితులను అవమానించేలా మాట్లాడిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు పావని గౌడ్ సునీత రావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాథోడ్ రాంచంద్,రాథోడ్ బలిరామ్, ఆడే కవిందర్,విన్కరే,ఉత్తమ్,మానే,మరోతి,రాథోడ్, సంతోష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలో పాల్గొన్న క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలంలోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు కృతజ్ఞత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత ను వెలుగులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో వేల్పూర్ రెవెన్యూ శివారులో గల కుండలిని జ్ఞాన యోగి అవధూత శ్రీ శ్రీ శ్రీ గోవింద గిరి స్వామి దివ్య యోగా ఆశ్రమంలో శుక్రవారం. కృతజ్ఞత. అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించ రూ ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ఆధ్యాత్మిక వేత్త ధర్మ ప్రచారకులు శ్రీ రాఘవేంద్ర స్వామి కమిటీ సభ్యులు జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అనంతరం తెలుగు ఆంగ్లభాషలో 178 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు. మందాపురం లింబాద్రిగౌడ్. కొయ్యల రాఘవేందర్. కూ శన్న గారి నరసయ్య. అబ్బ గోని జగదీశ్వర్ గౌడ్. నోముల గంగారెడ్డి. సాయిరాం బాలరాజ్. గడ్డం మల్లేష్. కొండ అశోక్ గౌడ్. మహేందర్. కంకణాల రాజేశ్వర్. తీగల రఘు. కమిటీ సభ్యులు స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ ఒకరి మృతి

ముధోల్: 11సెప్టెంబర్:విజన్ ఆంధ్ర : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లికి చెందిన బాయమొల్ల సాయిలు గురువారం సాయంత్రం నాయబాది నుండి ముధోల్ కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో భైంసా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతునికి భార్య రాధ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు

# వ్యవసాయ కళాశాల, ఆదిలాబాద్‌లో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ



ఆదిలాబాద్, సెప్టెంబర్ 11: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల, ఆదిలాబాద్‌లో గ్రీన్ క్లబ్ కార్యకలాపాల్లో భాగంగా పర్యావరణహిత గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. వై. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సహజ మట్టితో తయారు చేసిన పర్యావరణహిత గణేశ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పాప్), రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉన్నందున, సహజ మట్టి విగ్రహాలను వినియోగించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల విభాగాధిపతి డా. జి. మంజులత మాట్లాడుతూ, "జవశ్రీవఎతీఖఅఙ్ఞ ఖీఱఙ్ఙ ఙ్ఙఙ జఱఅజఱతీశీఅవఙ్ఖ్రీ =వ-ంజూశీఅంఅఎఙశ్రీఙ్ఎ" అనే సందేశంతో గణేశ ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. గణేశ ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా నీటి వనరులు, జలచరాలు మరియు ప్రకృతి పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, జలచరాల రక్షణ మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలోని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. జి. అనిత, డా. డి. కుమారస్వామి, డా. సుధాన్షు కస్బె, డా. ఎం. సునీల్ కుమార్, డా. అనిల్ కుమార్, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఐక్య పోరాటం

## యు ఎఫ్ బి యు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా మంచిర్యాలలో భారీ ర్యాలీ

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 11 ( విజన్ ఆంధ్ర) యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన దేశవ్యాప్త ఒకరోజు సమ్మెకు మద్దతుగా మంచిర్యాలలో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ఐక్యంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెడ్డి కాలనీ బ్రాంచ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.

ఈ సందర్భంగా ఎస్బిఐ ఎస్యుహెచ్చి మంచిర్యాల రీజినల్ సెక్రటరీ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ వెంకటేష్ ఏజీఎస్ సతీష్ ఓబిసి సత్యనారాయణ యూబిఐ ఆర్ఎస్ వసంత కుమార్ టి జి బి బ్యాంక్ ఆర్ఎస్ రాము సురేష్ ఎడిసిసిబి బాలరాజు తదితర యూనియన్ నాయకులు, వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 5 డేస్ బ్యాంకింగ్‌ను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించేందుకు బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని కోరారు. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సేవలు అందిస్తున్నప్పటికీ, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమం, మెరుగైన పని పరిస్థితులు, తగినంత సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. 5 డేస్ బ్యాంకింగ్ వెంటనే అమలు చేయాలి బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అంటూ ఉద్యోగులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగుల ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం మంచిర్యాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని బ్యాంకుల ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పోరాడుతున్నాయని తెలిపారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం అవసరమైన అన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్లాస్టిక్‌కు 'నో'.. మట్టి వినాయకుడికి 'జై'

**- విద్యార్థులకు 200 మట్టి వినాయక విగ్రహాలు, 300 చేతి సంచుల పంపిణీ**

**- పర్యావరణ పరిరక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ**

**- ప్లాస్టిక్ కవర్లకు వ్యతిరేకంగా విద్యార్థుల అవగాహన ర్యాలీ**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన కల్పిస్తూ సూరారం కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలు, చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 200 మట్టి వినాయక విగ్రహాలు, 300 చేతి సంచులు అందజేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా విడనాడాలని విద్యార్థులకు సూచించారు. కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా చేతి సంచులను వినియోగించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు.

ఇంటినుంచే మార్పు మొదలు

పర్యావరణాన్ని కాపాడేందుకు భవిష్యత్తులో తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తామని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు చేతి సంచులను వెంట తీసుకెళ్లేలా అమ్మానాన్నలకు సూచిస్తామని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీమతి పుణ్యవతి, మల్లికార్జున్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారుల నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిస్తే భవిష్యత్తులో పచ్చని సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# కోడలిపై మామ గొడ్డలితో దాడి - తలపై తీవ్ర గాయాలు.. కర్నూలు హాస్పటల్ కు తరలింపు

గట్టు సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోన గ్రామంలో తనను ప్రశ్నించిందన్న ఆగ్రహంతో కోడలు రీటాపై మామ కొయ్య తిమ్మప్ప గొడ్డలితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఇటుక బట్టీల పనికి తీసుకెళ్తానని రూ.లక్ష అడ్వాన్స్ తీసుకుని, పనికి వెళ్లకుండా మద్యం సేవిస్తూ డబ్బులు ఖర్చు చేస్తున్నాడని రీటా ప్రశ్నించడంతో తిమ్మప్ప గొడ్డలితో ఆమె తలపై నరికినట్లు ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన రీటాను అయిజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. బాధితురాలి వాంగ్మూలం మేరకు తిమ్మప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

– ట్రెస్మా ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ కృష్ణారెడ్డి

జగదేవపూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డి ఎంఈఓ సైదులు, స్థానిక సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో గజ్వేల్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలను ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో గజ్వేల్ డివిజన్ లోని 31 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు పిల్లల దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్రెడ్డి, ఇన్నారెడ్డి, చంటి, అంబాదాస్, కర్ణాకర్, నర్సింహారెడ్డి, రామస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమండ్ల ఆలయం దగ్గర శ్రావణమాస ముగింపు

గండీడు. సెప్టెంబర్ 11 ( విజన్ ఆంధ్ర ) : గండీడ్ మండల పరిధిలోని వెన్నచెడు గ్రామంలో వెన్నెవాళ్ళ హనుమండ్ల ఆలయం దగ్గర శ్రావణమాస ముగింపు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 5:30 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమైంది. అనంతరం ఈ కార్యక్రమం భక్తి పారవశంతో ఆధ్యాత్మిక శోభతో భజన, సత్సంగం మధ్యాహ్నం అన్న అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కర్నె వెంకటయ్య, విజయభాస్కర్ రెడ్డి, బాలయ్య,నిరంజన్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఆబాల గోపాలం నుంచి అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కోడేరు సెప్టెంబర్ 11 విజన్ ఆంధ్ర మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి కే భాస్కర్ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో విజయలక్ష్మి హాజరయ్యారు. అదేవిధంగా కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాములు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయుడు రాములును ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించినందుకు సంతోషంగా ఉందని అదేవిధంగా మేము పనిచేస్తున్న పాఠశాలల్లో మెరుగైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని విద్యార్థులనకు మంచి ఉన్నత విద్యను అందుకునే విధంగా ప్రోత్సహిస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నుంచి శివకుమార్, ఉపాధ్యాయులు ఎంపీడీవో ఎంఆర్పిలు మండల విద్యా కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో చెన్నయ్య ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు

గట్టు సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో గట్టు మండల ఎంపీడీవో చెన్నయ్య బదిలీపై శ్రీరంగాపురం కు వెళ్తున్న సందర్భంగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాస్ హనుమంతు నాయుడు ఆయనను శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచులు తిమ్మప్ప,సాకి డేవిడ్, తిమ్మప్ప, ఎస్.రాము నాయుడు,ఉప సర్పంచు బాసు గోపాల్,నూర్ పాషా,లోకేష్,రాజు నాయుడు, యు.తిరుమల్,మద్దిలేటి, తిమ్మప్ప,లక్ష్మణ,హనుమంతు, తిమ్మారెడ్డి,వెంకటేష్,రవి, వీరేష్, రాజు, నరసింహులు, మరియు వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో 329వ ర్యాంక్ సాధించిన,రాథోడ్ కల్యాణికి రహేమాన్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

లింగాపూర్ సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర )ఇటీవల నిట్ లో 329వ ర్యాంకు సాధించిన నిరుపేద గిరిజన విద్యార్థిని పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదనే సంకల్పంతో రెహమాన్ ఫౌండేషన్,తరఫున విద్యా వైద్య కొరకు ఆర్థిక సహాయం అందజేశారు.లింగాపూర్ మండలంలోని మోతీపటార్ గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థిని రాథోడ్ కల్యాణి వైద్య విద్యనునిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన కల్యాణి తండ్రి శ్యాంరావుపదేళ్ల క్రితమే మృతి చెందారు.ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుకున్న కల్యాణి ఎలాంటి కోచింగ్ లేకుండా వ్యవసాయ పనులకు వెళ్తూనే యూట్యూబ్ ద్వారా పాఠాలు వింటూ నీట్‌కు సిద్ధమైంది.ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ఎస్టీ కేటగిరీలో 329వ ర్యాంక్ సాధించి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందింది. అయితే, వైద్య విద్యను కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని రెహమాన్ ఫౌండేషన్ సభ్యుడు జాటోత్ దవిత్ కుమార్ గుర్తించి, విద్యార్థిని పరిస్థితిని ఫౌండేషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ వెంటనే స్పందించి రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. రెహమాన్ ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సహాయాన్ని అందించినట్లు ఫౌండేషన్ సభ్యుడు, జాధవ్ అశోక్, జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు. ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులకు అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా రెహమాన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జాధవ్ అశోక్, జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా,గ్రామ పెద్దల సమక్షంలో రాథోడ్ కల్యాణికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కల్యాణి ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి వైద్యురాలిగా ఎదిగి, భవిష్యత్తులో ఆర్థికంగా వెనుకబడిన మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ ఆకాంక్షించారు. పేదరికం కారణంగా ఉన్నత విద్యను కొనసాగించలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ తన వంతు సహకారం అందిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సామాజిక సేవకులు జాధవ్ నవీన్, జాధవ్ రంజిత్, గ్రామస్తులు రాథోడ్ సుభాష్, రాథోడ్ విజేష్, రాథోడ్ జితేందర్ తదితరులుపాల్గొన్నారు.

# దళిత ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు...

### బీఆర్ఎస్ నేతల తీరును నిరసిస్తూ కొత్తకోటలో కాంగ్రెస్ ఆందోళన..

కొత్తకోట సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) :దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి, పీసీసీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు దళిత ప్రజా ప్రతినిధులపై చేసినట్లు ఆరోపిస్తున్న అభ్యంతరకర వ్యాఖ్యలు, అనుచిత భాషను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో గడ్డం ప్రసాద్‌ను శాసనసభ స్పీకర్‌గా ఎన్నుకున్న విషయాన్ని వారు గుర్తుచేశారు. అలాంటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిపై బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. అదేవిధంగా దళితులు బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఇంటి ముట్టడికి వెళ్లిన రోడ్డును పసుపు నీటితో శుద్ధి చేయడం దళితులను అవమానించే చర్యగా వారు అభివర్ణించారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకుల వైఖరిలో మార్పు రావాలని, ప్రజా ప్రతినిధులను గౌరవించే విధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పల్లవి కృష్ణారెడ్డి, మదనాపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు దేశి పెంటన్న యాదవ్. వనపర్తి జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ పీజే. బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్‌జే. బోయజ్, సుధా రామ్మోహన్ రెడ్డి, జె. అఖిల, ఎం. సంజీవులు, బీమా చంద్రకాంత్, జి. మురళి, కోఆప్షన్ సభ్యులు తయ్యబ్, హఫీజ్, కొండారెడ్డి, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్లు రాచాల తిరుపతి, శంకర్ అయ్యా, మాజీ కోఆప్షన్ సభ్యుడు జేఎం. మీషేక్, జిల్లా నాయకులు సలీం ఖాన్, బాదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు మాసన్న, అర్జున్, ముస్తఫా, రామచంద్రయ్య, కిరణ్, రాజు నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్లపల్లి శేఖర్ రెడ్డి, రావుల కరుణాకర్ రెడ్డి, జేసీబీ రాములు, ఉమామహేశ్వర్ రెడ్డి, సంద వెంకటేష్, నరేందర్ సాగర్, మన్నెం, ముజీబ్, వనపర్తి కృష్ణారెడ్డి, శివరాములు, సాయి రెడ్డి, జేఆర్. కృష్ణయ్య, డొల్లు మన్నెం, సాయిల్ యాదవ్, శేఖర్, వెంకటేష్, శంకర్ యాదవ్, ప్రసాద్, యువజన నాయకులు నవీన్ రెడ్డి, సాయినాథ్, దిలీప్ రెడ్డి, సామాజిక మాధ్యమాల ప్రతినిధి కార్తీక్, జీఎంఆర్ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలకే పరిమితమవుతున్నాయని బీజేపీ మాజీ మండల అధ్యక్షులు కిషన్, భూపాల్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు కుమ్మరి స్వామి విమర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వ్యవసాయ సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు పరస్పర ఆరోపణలు చేసుకోవడం కాకుండా తమ ఆస్తులు, ఆదాయ వివరాలను ప్రజల ముందు ఉంచాలని వారు కోరారు. అసెంబ్లీలో వ్యక్తిగత విమర్శలకు



బదులుగా ప్రజా సమస్యలపై చర్చించాలని సూచించారు. ప్రజలు రాజకీయ పార్టీల పనితీరును గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు.

## గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 11 శుక్రవారం : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో తేదీ 11-09-2026 నాడు ఉయ్యాలవాడ గ్రామంలోని జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నందు విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిహారిక , సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ హాజరై మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు చట్టాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం వల్ల సమాజంలో నేరాలు జరగకుండా అరికట్టవచ్చు అన్నారు. విద్యార్థులకు బాల్య వివాహాలు , పోక్సో చట్టం గురించి గురించి వివరించారు. విద్యార్థి దశ అనేది భవిష్యత్తుకు బంగారు బాట వంటిది కాబట్టి విద్యార్థులు అందరూ జీవితంలో గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ,గవర్నమెంట్ లాయర్ శ్రీరామ్ ఆర్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతితో బాధ్యత మరింత పెరిగింది!

**- ఏఎస్ఐగా హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ సలామ్‌కు పదోన్నతి**

**- జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానం**

**- కొత్త బాధ్యతల్లోనూ సమర్థంగా రాణించాలని ఆకాంక్ష**

జీడిమెట్ల, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్రా): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న అబ్దుల్ సలామ్‌కు అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది అబ్దుల్ సలామ్‌ను అభినందించి, పదోన్నతితో కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణను సిబ్బంది ఈ సందర్భంగా కొనియాడారు. అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా కొత్త బాధ్యతల్లోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్‌హెచ్‌ఓ, సిబ్బంది ఆకాంక్షించారు. పదోన్నతి సందర్భంగా సహచర పోలీసు సిబ్బంది అభినందనలు తెలుపడంతో పోలీస్‌స్టేషన్‌లో ఆత్మీయ వాతావరణం నెలకొంది.

# ఏ25 సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి

గద్వాల సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో): జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మోదీజీ ఏ25 -- సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గద్వాల పట్టణంలోని డికె .బంగ్లా లో వివిధ సేవా కార్యక్రమాలు, వాటి నిర్వహణ విధానం, కార్యాచరణ ప్రణాళికపై మండల కమిటీ సభ్యులకు అవగాహన కల్పించే సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభమయ్యే ఈ సేవా కార్యక్రమాలు నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా వివిధ రూపాల్లో నిర్వహించనున్నట్లు సమావేశంలో వివరించారు. ప్రజాసేవే లక్ష్యంగా, సమాజంలోని వివిధ వర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ 25 సంవత్సరాల విశేష ప్రజా జీవితాన్ని, దేశ సేవలో ఆయన అందించిన అపూర్వమైన సేవలను వివరించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రజా జీవితం నుంచి భారత ప్రధానమంత్రిగా దేశాన్ని అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా ముందుకు తీసుకెళ్తున్న తీరు గురించి కార్యకర్తలకు వివరించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడం, ప్రతి మండలంలో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం, సమాజంలోని అన్ని వర్గాలకు సేవా కార్యక్రమాల ప్రయోజనం అందేలా కృషి చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నెల రోజుల పాటు నిర్వహించనున్న మోదీజీ ఏ25 -- సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలను జోగులాంబ గద్వాల జిల్లాలో విజయవంతం చేసేందుకు మండల కమిటీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవా సంకల్ప్ అభియాన్ కన్వీనర్ రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి లు శ్యామ్ రావ్,కేక్. రెడ్డి, ఉపాధ్యక్షులు మళ్ళెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, సంజీవ రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్ శాలన్న ,జిల్లా మహిళ మోర్చా సమత మధు గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ మోర్చా దాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృక్షాలతోనే మానవ జాతి మనుగడ సాధ్యం..

**- వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సౌబగ్య సేవా సంకల్ప సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు పుట్టినరోజున**

**- వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలు నాటిన సభ్యులు..**

మక్తల్ సెప్టెంబర్ 11 విజన్ ఆంధ్ర : మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ (అంతర్జాతీయ అధ్యక్షులు ) సౌభాగ్య సేవాసంకల్ప కే సి జి ఎఫ్ శిద్దా వెంకట సూర్య ప్రకాష్ రావు పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల మొక్కలు నాటినట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరిక్రిష్ణ తెలిపారు. తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, అనంతరం స్థానిక మక్తల్ పట్టణం ప్లే గ్రౌండ్ ఎంపీపీ ఎస్ పాఠశాల, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం , వాసవి మాత దేవాలయం వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. వాసవి క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ కల్వ శ్రీనివాస్, సంఘ పెద్దలు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రతి క్లబ్బు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెట్టుకున్నాయని, అందులో భాగంగా మక్తల్ పట్టణంలో మొక్కలు నాటడం జరిగిందని, దోనర్లు వైశ్యులు ఉంటారని సేవా మాత్రం అన్ని వర్గాల ప్రజలకు బీదవారికి మా వాసవి క్లబ్ తరఫున చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ.. చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, చెట్టుగా మారే వరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ కల్వ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బిలకంటి నరసయ్య, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మనసాని వెంకటేష్,వాసవి సభ్యులు తాలంపల్లి రవికుమార్, ఎంఈఓ అమిరుద్దీన్, కార్యదర్శి ఆంజనేయులు,ఎమ్మార్సీ కోఆర్డినేటర్ గౌడంపల్లి శ్రీనివాస్, ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో గణేష్ ఉత్సవ కమిటీలకు పోలీసుల కఠిన మార్గదర్శకాలు

**-- ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలి: సీఐ కే. మహేష్, ఎస్సై ఎన్. రాజశేఖర్**

రాజాపూర్ విజన్ ఆంధ్ర 11 : రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జడ్చర్ల గ్రామీణ సిఐ మహేష్, రాజాపూర్ ఎస్సై రాజశేఖర్ ఉత్సవ కమిటీలకు సూచించారు. రాజాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవాల నిర్వహణ పై ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల ఏర్పాటుతో పాటు నిమజ్జన ఊరేగింపులో నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన నియమ నిబంధనలను పోలీసులు వివరించారు.

మండపాల వద్ద భద్రతా చర్యలు

విగ్రహాల ఏర్పాటుకు ముందుగానే పోలీస్ శాఖకు సమాచారం అందించి, అధికారిక పోలీస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

మండపాల వద్ద 24 గంటల భద్రత ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు, అత్యవసర లైట్లు, క్యూ బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేశారు. మండపం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రమాదకర వస్తువులు, రాళ్లు, కర్రలు, చెత్తకుప్పలు లేకుండా చూడాలని తెలిపారు. డీజేలు, లౌడ్‌స్పీకర్లపై నిబంధనలు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా డీజేలు వినియోగించరాదని పోలీసులు స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్ల వినియోగం చేయరాదని తెలిపారు. శబ్ద కాలుష్యం వల్ల విద్యార్థులు, వృద్ధులు, ఆస్పత్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు ఇబ్బందులు కలగకుండా శబ్ద పరిమితులను పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జన ఊరేగింపులో నిబంధనలు

నిమజ్జనం కోసం అవసరమైన వాహనాలను నిర్వాహకులే ముందుగా ఏర్పాటు చేసుకోవాలని, ఒక విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతిస్తామని పోలీసులు తెలిపారు.

నిమజ్జనం రోజున పోలీసుల సూచనల మేరకు వాహనాలు బయలుదేరాలని, పోలీసులు కేటాయించిన ప్రత్యేక నంబర్‌ను వాహనంపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.

విగ్రహాలను తరలించే వాహనాలపై లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయరాదని, మద్యం లేదా ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్న వ్యక్తులను ఊరేగింపులోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

నిమజ్జన ఊరేగింపులో కత్తులు, బాకులు, తుపాకులు తదితర మారణాయుధాలను తీసుకెళ్లరాదని పోలీసులు హెచ్చరించారు. కర్రలు ఉపయోగించే వారు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. రాజకీయంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా విద్యుత్ తీగలు, హైటెన్షన్ లైన్లు ఉన్న ప్రాంతాల్లో విగ్రహాలను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, పోలీస్ కంట్రోల్ రూమ్: 8712659360, ఎమర్జెన్సీ నంబర్: 112కు ఫోన్ చేయాలని సీఐ కే. మహేష్, ఎస్సై ఎన్. రాజశేఖర్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించి పోలీస్ శాఖకు సహకరించాలని వారు కోరారు.

## దౌదర్‌పల్లిలో ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్

గద్వాల సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని దౌదర్‌పల్లి 7వ వార్డులో పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ఏర్పాటుకు అనుమతి లభించింది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారిణి జయలక్ష్మి సహకారంతో అనుమతి మంజూరైనట్లు తెలిపారు. జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సునీత పర్మిషన్ లెటర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డికి అందజేశారు. దీంతో చదువు మధ్యలో నిలిచిపోయిన విద్యార్థులకు విద్యను కొనసాగించే అవకాశం కలగనుంది.

## కొమిరెడ్డిపల్లిలో రీసర్వే పనులను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ శుక్రవారం ఆర్డీఓ నవీన్తో కలిసి మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మండల సర్వేయర్ ఆధ్వర్యంలో చేపడుతున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆమె, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీసర్వే పనులను నిర్దేశిత నిబంధనలు, మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా నిర్వహించి, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీసర్వేలో భూ వివరాల నమోదును క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూసాపేట మండల తహసీల్దార్, ఎంపీడీఓ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (=×o), మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖఅమరుల త్యాగాలకు ఘన నివాళి

**- మృతి చెందిన అడవి అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించిన జిల్లా డీఎఫ్ఓ.**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి:(విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 11 ఫారెస్ట్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 'ఫారెస్ట్ అమరవీరుల స్థూపం' వద్ద జిల్లా డీఎఫ్ఓ అచ్చంపేట అమ్రాబాద్ ఎఫ్డిఓలతో పాటు పలువురు అటవీ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించి అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగ డీఎఫ్ఓ మాట్లాడుతూ:

అటవీ పరిరక్షణే ధ్యేయంగా అడవులను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో స్మగ్లర్లు, అక్రమార్కుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల పోరాట పటిమ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సిబ్బందికి అండగా: అటవీ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూనే, ప్రకృతి సంపదను కాపాడటానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరుల కుటుంబాలకు ప్రభుత్వం శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అడవి శాఖలో అమరులైన వృద్ధుల కుటుంబ సభ్యులను చాలువతో సత్కరించారు. అనంతరం ఎన్జీవో సభ్యుడు జట్టి రమేష్ ను చాలువతో సత్కరించి అభినందించారు. అడవుల భూములు కబ్జాకు గురైతే నల్లమల్ల ఫారెస్ట్ అడవిలో జంతువులను ఎవరైనా వేటాడినట్లు సమాచారం తెలిస్తే ముందుగా ఆ గ్రామ ప్రజాప్రతినిధులతో సర్పంచ్తో మాట్లాడి సమస్యను అక్కడే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని , సమస్య తీరమైతే జిల్లా కార్యాలయానికి చేరవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల పాలన దేశానికి శ్రీరామరక్ష

**భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు తొమ్మిది కార్యక్రమాలు**

**ప్రతి బూత్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలి: కట్టా సుధాకర్‌రెడ్డి**

కల్వకుర్తి సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు కట్టా సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని భాజపా కార్యాలయంలో మున్సిపాలిటీ, మండల స్థాయి సేవా సంకల్ప అభియాన్ కార్యశాలను నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కట్టా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా తొమ్మిది కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజులపాటు ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహించి వాటిని నరేంద్ర మోదీకి జన్మదిన కానుకగా అందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. 25 ఏళ్ల క్రితం సామాన్య కార్యకర్తగా, స్వయంసేవకుడిగా ఉన్న నరేంద్ర మోదీ నేడు ప్రపంచ నాయకుడిగా ఎదగడం ఆయన సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమన్నారు. దేశంలో నరేంద్ర మోదీతో పోటీపడే నాయకుడు లేరని, భవిష్యత్తులోనూ పుట్టబోడని అన్నారు. భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే వరకు మోదీ అలుపెరగకుండా పనిచేస్తారని పేర్కొన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి కార్యకర్త దేశం విశ్వగురువుగా ఎదిగే వరకు విశ్రమించకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోర్చా అధ్యక్షులు, పదాధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ, రూరల్ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మట్ట నరేష్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యనిర్వాహక సభ్యుడు గుండోజు గంగాధర్, జిల్లా సేవా సంకల్ప అభియాన్ సహ కన్వీనర్ బోడ నరసింహ, మున్సిపాలిటీ, రూరల్ కన్వీనర్లు నరేడ్ల శేఖర్‌రెడ్డి, సూర్యకృష్ణగౌడ్, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, అంజన్‌రెడ్డి, కురుమిద్ద సర్పంచ్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఎనుగొండ రామకృష్ణ, వరికుప్పల శ్రీరాములు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాగుల్దాస్ నరేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బొద్దుపల్లి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు దేవర్ల మహేష్, పెద్దారి పర్వతాలు, బచ్చలకూర శ్రీశైలం, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు వంశీ నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కృష్ణయ్య, బొద్దుపల్లి శ్రీకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పరశురాములు, యువ మోర్చా అధ్యక్షుడు తోడేటి అరవింద్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిరణ్‌రెడ్డి, మోతే హుస్సేన్, కోశాధికారి లక్ష్మీనరసింహ, నాయకులు బాలరాజుగౌడ్, మాయని రాజశేఖర్, ఆనంద్, వెంకటేష్, చింటూ, రంగయ్య, వివిధ బూత్ అధ్యక్షులు, పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి

**- టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 11,(విజన్ ఆంధ్ర); నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లోని 220/132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, శుక్రవారం పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా, లోడ్ పరిస్థితి, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాల పనితీరును సీఎండీ పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి రైతులకు అందుతున్న వ్యవసాయ విద్యుత్ సరఫరాపై వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా అక్కాపూర్ సబ్‌స్టేషన్‌కు కొత్తగా 160 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారు. కాలిపోయిన 50 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినందున దాని పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకొని వ్యవసాయ రంగానికి నిరంతరాయ విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ ట్రాన్స్‌ఫార్మర్‌పై అయినా అధిక లోడ్ నమోదైతే వెంటనే పరిస్థితిని సమీక్షించి అవసరమైన చోట అదనపు లేదా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సబ్‌స్టేషన్లలో సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులు మినహా లైన్ క్లియరెన్స్ (ఎల్‌సీ)లు ఇవ్వకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు, పరికరాల వద్ద విధులు నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సీఎండీ స్పష్టం చేశారు. భద్రతా పరికరాలను వినియోగిస్తూ పనులు చేపట్టాలని, విద్యుత్ ప్రమాదాల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సూచించారు. గణేష్ చతుర్థి సందర్భంగా వినాయక మండపాలు, నిమజ్జన కార్యక్రమాల వద్ద విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ లైన్లకు సమీపంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్‌స్టేషన్లలోని కెపాసిటర్ బ్యాంకులను సమర్థంగా వినియోగించి పవర్ ఫ్యాక్టర్‌ను మెరుగైన స్థాయిలో నిర్వహించాలని సూచించారు. వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీఎండీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో CGRF మెంబర్ టెక్నికల్ జేఏఆర్ చవాన్, ఎస్ఈ రమేష్, డీఈలు నాగరాజు, తిలక్, వెంకట్రామయ్య, ఏఈలు సంజీవ్, వెంకటపతి రాజు, మల్లేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదననికి విశేష స్పందన



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్11: కూకట్ పల్లి జోన్, అల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని దీనబంధు కాలనీ లోగల అమ్మవారి ఆలయంలో దాతల సహకారంతో స్థానిక సీనియర్ నేత వెంకటేశ్వర శెట్టి ఆధ్వర్యంలో అమావాస్య కు నిర్వహిస్తున్న అన్నదానానికి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం ఆషాఢ మాసం అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి దేవ భూషనమ్, మీస వెంకటయ్య చిరంజీవి మంగలి బస్వరాజు, చెరన్ చిన్నారావు, శేషు, అనీల్, శ్రీహరి, రేణు కుమార్, శ్రీను మహేష్ ఏం.శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మధుపై చర్యలు తీసుకోవాల్సిందే....

**-గాదిగూడలో నిరసలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు**

గాదిగూడ, సెప్టెంబర్ 11(విజన్ ఆంధ్ర ):శాసనసభ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బారాస ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యాలు అహంకారపూరితమని కాంగ్రెస్ నేతలు ధ్వజామెత్తారు. శుక్రవారం గాదిగూడ మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి మార్కెట్ చైర్మన్ సోయం మారుతీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉండి స్పీకర్ ను దూషించడం దుర్మార్గం మధుపై చర్యలు తీసుకోవాల్సిందే అని అన్నారు. మండల అధ్యక్షులు సిడాం వామన్ మాట్లాడుతూ అణగారినవర్గాలు అత్యున్నత పదవుల్లో కూర్చుంటే భారస ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు చూస్తూ ఊరులేకపోతున్నారు. లేని స్పీకర్ తల్లి గురించి అవమానకరంగా మాట్లాడిన తాత మధు ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు అయనపై అట్రాసిటి కేసు పెట్టాలి అని పేర్కొన్నారు.మాజీ అధ్యక్షులు గేడం పర్శురామ్,ప్రకాష్ బీసీ సెల్ అధ్యక్షులు, ప్రభాకర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, కైలాస్ సర్పంచ్, దేవుశావ్ సర్పంచ్,కేసోరావ్ సర్పంచ్,విష్ణు ఎస్సీ సెల్ అధ్యక్షులు,దావుజీ కిసాన్ సెల్ అధ్యక్షులు,అర్జున్, పాండురంగ్,కురే మారుతీ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్చర్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినికిడి కార్యక్రమా పరిశీలన

మహబూబ్ నగర్ : రెవెన్యూ అదనపు కలెక్టర్, మహబూబ్‌నగర్ ఉ 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం ERO జె.ఎల్.బి హరిప్రియ, SIR-2026లో భాగంగా జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో AERO/కమిషనర్, జడ్చర్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినికిడి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్/ AERO, జడ్చర్ల, అదనపు తహసీల్దార్, జడ్చర్ల మరియు ఎలక్షన్ ఋ, 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తికి రెండు మరణ ధృవపత్రాలు – బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 11: ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు తేదీలతో మరణ ధృవపత్రాలు జారీ చేసిన ఘటనలో బొమ్మనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. రమేష్ బాబును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వివరాల్లోకి వెళితే...

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామ పంచాయతీలో ఈ అవకతవక జరిగింది. "ఒక్కరికీ రెండు ధృవపత్రాలు" అనే శీర్షికన వివిధ తెలుగు దినపత్రికల్లో వచ్చిన వార్తలపై అచ్చంపేట డివిజనల్ పంచాయతీ అధికారి విచారణకు ఆదేశించారు. విచారణ నివేదిక ఆధారంగా కలెక్టర్ ఈ చర్యలు తీసుకున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తెలిపారు.

విచారణలో తేలిన అంశం ప్రకారం.. 01.08.2024 నుంచి బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వి. రమేష్ బాబు ఒకే మరణించిన వ్యక్తికి రెండు పర్యాయాలు వేర్వేరు తేదీలతో మరణ ధృవపత్రాలు జారీ చేశారు. ఆన్‌లైన్ రికార్డుల్లో రెండుసార్లు నమోదు చేయగా, మరణ ధృవపత్రాల జారీ రిజిస్టర్‌లో మాత్రం ఒకసారి మాత్రమే నమోదు చేశారు.

ఒకే వ్యక్తికి వేర్వేరు తేదీలతో రెండు ధృవపత్రాలు జారీ చేయడం, రికార్డులను సక్రమంగా నిర్వహించకపోవడం, అధికారాల దుర్వినియోగం, విధుల్లో నిర్లక్ష్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ సివిల్ సర్వీసెస్ (జజూా) రూల్స్ 1991 లోని రూల్ 8(1) ప్రకారం తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేసినట్లు డీపీఓ తెలిపారు.

# ఆలయ అభివృద్ధి పనుల వద్ద కాంట్రాక్టర్ దురుసు ప్రవర్తన!

**- విలేకరులను అడ్డుకుని.. ఈఓ అనుమతి తీసుకురావాలంటూ హుకుం**

**- మీడియాను అవమానించే అధికారం కాంట్రాక్టర్‌కు ఎవరిచ్చారు?**

**- పారదర్శకతపై అనుమానాలకు తావిస్తున్న ఘటన**



మహదేవపూర్ సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కొనసాగుతున్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వెళ్లిన విలేకరులకు చేదు అనుభవం ఎదురైంది. అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకునేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులను కాంట్రాక్టర్ అడ్డుకోవడమే కాకుండా, ఆలయ ఈఓ అనుమతి తీసుకుని రావాలంటూ దురుసుగా వ్యవహరించినట్లు విలేకరులు ఆరోపించారు.

ఆలయ అభివృద్ధి పనులు ప్రజాధనంతో, ప్రజల ఆసక్తికి సంబంధించిన అంశాలు కావడంతో వాటి పురోగతిని పరిశీలించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం మీడియా బాధ్యత. అలాంటి సమయంలో పనులు జరుగుతున్న ప్రదేశంలోకి వెళ్లిన విలేకరులను అడ్డుకుని, అనుమతుల పేరుతో నిలువరించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆలయ ఈవోని సంప్రదించగా ఈవో కు ఎలాంటి సంబంధం లేదు అని ఇరిగేషన్ అధికారులకు మాత్రమే సంబంధం ఉంటుందని చేతులు దులుపుకునారు శ్రీ కాళేశ్వరం దేవస్థానానికి ఈవో అయినా ఎలాంటి సంబంధం లేదు అనడంలో ఆంతర్యం ఏమిటి..? కాళేశ్వర ఆలయం అభివృద్ధి జరుగుతుందా లేక లోపట గూడు గుటాని జరుగుతుంద.? ప్రశ్న స్థానికల్లో చేర్చానీయంషంగా మారింది..! మీడియాను ప్రశ్నించే అధికారం కాంట్రాక్టర్‌కు ఎవరిచ్చారు?

ఆలయ అభివృద్ధి పనుల వద్ద మీడియా ప్రతినిధులను నిలువరించే అధికారం కాంట్రాక్టర్‌కు ఎవరు ఇచ్చారనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. పనుల నాణ్యత, పురోగతి, ప్రజాధనం వినియోగం వంటి అంశాలపై మీడియా పరిశీలన చేయడం సహజమేనని పలువురు పేర్కొంటున్నారు.

అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాల్సిన సమయంలో మీడియా ప్రతినిధులను అడ్డుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. కాంట్రాక్టర్ ప్రవర్తనపై ఆలయ అధికారులు స్పష్టత ఇవ్వాలని, మీడియా ప్రతినిధులతో దురుసుగా వ్యవహరించిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విలేకరులు డిమాండ్ చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధి పనులు ప్రజల కోసం జరుగుతున్నవే అయితే.. వాటి పరిశీలనకు మీడియాను ఎందుకు అడ్డుకుంటున్నారనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

## నలంద. హైస్కూల్లో. ఓర హోరి గా సాగుతున్న 70వ మండల స్థాయి క్రీడలు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 11 ( విజన్ ఆంధ్ర) ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి గ్రామంలో గల స్థానిక నలంద హై స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న 70వ ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు రెండవ రోజు అత్యంత ఉత్సాహ భరితంగా హోరాహోరీగా సాగుతున్నాయి వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటూ ఆటల్లో గెలుపు కోసం గట్టి పోటీని ఇస్తున్నారు నేడు జరిగిన పోటీలలో కబడ్డీ కోకో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాలలో క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు క్రీడా స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు తలబడిన తీరు ప్రేక్షకులను తోటి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మరియు వ్యాయమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాని క్రమశిక్షణను అందిస్తాయని తెలిపారు. మండల స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తదుపరి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**- గణేష్ ఉత్సవాలు సోదరభావంతో జరుపుకోవాలి**

**- ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ కేపీవీ రాజు**

**- పట్నంలో గణేష్ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు**




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర ): గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ సంస్థల ప్రతినిధులు మరియు యువజన సంఘాల సభ్యులకు సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, విద్యుత్ మరియు ఇతర ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల ప్రజల మధ్య శాంతి, సామరస్యం మరియు సోదరభావం కొనసాగించేలా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. అలాగే డీజేలు వినియోగించరాదని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. పోలీసు శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఇచ్చే సూచనలు, నిబంధనలను ప్రతి గణేష్ ఉత్సవ కమిటీ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు పోలీసు శాఖతో పూర్తి స్థాయిలో సహకరించాలని ఏసీపీ కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు, ఇబ్బందులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనట్లయితే పోలీసు శాఖను వెంటనే సంప్రదించవచ్చని, ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఏసీపీ తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఏఈ సునీత, ఎస్ఎఫ్ఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, మంచాల సీఐ మధు, ఎంఓ పూరిట్ కీర్తన, అలాగే వివిధ గణేష్ ఉత్సవ కమిటీలు, ఉత్సవ సంస్థలు మరియు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**- ముధోల్ సీఐ రవీందర్ నాయక్**

తానూర్, సెప్టెంబర్ 11 : విజన్ ఆంధ్ర : తానూర్ మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాల వద్ద భద్రత, విద్యుత్ భద్రత, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడటం, ఊరేగింపుల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. పోలీసు, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీధర్, ఎస్ఐ జుబేర్, ఎంపీఓ అమీర్, విద్యుత్ శాఖ అధికారులు, సర్పంచ్ మాధవరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా నాయకత్వంలో భూమి పంపిణీ

**- రైతాంగ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి**



లింగాల గణపురం సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం (1946--1951)లో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతులు పోరాడారని వక్తలు పేర్కొన్నారు. "భూమి--భుక్తి--విముక్తి" నినాదంతో సాగిన ఆ పోరాటంలో పేదలు, భూమిలేని రైతుల హక్కుల కోసం ఉద్యమాలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా లింగాల గణపురం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్ మాట్లాడుతూ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు వివరించారు. మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం, గోసంగి శంకరయ్య, గండి అంజయ్య, మబ్బు ఉప్పలయ్య, అతియా సుల్తానా, శాఖా కార్యదర్శులు వెంకటేష్, నక్క మంజుల, వేల్పుల యాదగిరి, గండి అంజయ్య, బొత్త క్రింది తదితరులు పాల్గొన్నారు. -- రిపోర్టర్: రాజోజు మహేష్

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం.

జన్నారం, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : అంగన్వా డీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యా సం చేయించారు. 9వ రాష్ట్రీయ పోషణ మాసం సం దర్భంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలో ని పొనకల్ గ్రామపరిధికి చెందిన అక్కపెల్లిగూడ లోని1వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా ఐసీడీస్ సుపర్వైజర్ కవిత చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు పౌష్టికా హారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎక్కువ ప్రోటీ న్ ఉన్న ఆహారాన్ని పిల్లలుకు పెట్టడం ములంగా పిల్లల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పతుందని వి వరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వీణ రాణి, పద్మ, రమ, గర్భిణీలు, తల్లులు పాల్గొ న్నారు.

# శక్తి విధానాన్ని రద్దు చేయాలి..

**- పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన**

**- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు**

**ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను ప్రైవేట్ యూనివర్సిటీల్లో విలీనం చేయొద్దని డిమాండ్**

చౌటకూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి విధానాన్ని ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. తమ విద్యా హక్కులు, కళాశాలల ప్రత్యేక గుర్తింపు, భవిష్యత్ ఉపాధి అవకాశాలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరుతూ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అమలు చేస్తున్న శక్తి విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు కళాశాల నుంచి బయటకు వచ్చి సర్వీస్ రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి, సాంకేతిక విద్యాశాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ యూనివర్సిటీల్లో విలీనంపై అభ్యంతరం

ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేట్ యూనివర్సిటీల్లో విలీనం చేసే విధానాన్ని అనుసరిస్తోందని విద్యార్థులు ఆరోపించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు ప్రత్యేక గుర్తింపు లేకుండా ఒకే విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకువస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఫీజు విధానం మారి భారీ ఫీజులు వసూలు చేసే పరిస్థితి వస్తే పేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడం కష్టమవుతుందని పేర్కొన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉ ండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

పాలిటెక్నిక్ ప్రత్యేక గుర్తింపును కాపాడాలి

శక్తి విధానం అమలుతో పాలిటెక్నిక్ విద్యార్థులు తమ ప్రత్యేక గుర్తింపును కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్యా సిలబస్‌ను పరిమితం చేసే అవకాశం ఉందని, దీని వల్ల విద్యార్థుల ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రత్యేకంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్న బీటెక్ లాటరల్ ఎంట్రీ అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తమ విద్యా భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాలను విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకోవడం సరికాదని అన్నారు.

జీవో నంబర్ 97 రద్దు చేయాలి

తమ సమస్యలకు ప్రధాన కారణంగా ఉన్న జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తూ ప్రత్యేక వ్యవస్థను కొనసాగించాలని కోరారు.

ప్రభుత్వం స్పందించే వరకు తమ ఆందోళనలను కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు. తమ డిమాండ్లపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించినప్పటికీ, స్పష్టమైన నిర్ణయం వెలువడే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

అధికారుల తక్షణ స్పందన కోరిన విద్యార్థులు

శక్తి విధానానికి సంబంధించిన పూర్తి వివరాలను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయాలని, అమలు వల్ల తమ చదువులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటే తమ భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

తమ విద్యకు ఆటంకం కలిగించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని విద్యార్థులు స్పష్టం చేశారు. సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

శివంపేట పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనతో శక్తి విధానం మరోసారి చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉ ంచుకొని ప్రభుత్వం, సాంకేతిక విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతారా అన్నది వేచి చూడాలి.



## అండర్-14, అండర్-17 విజేతలకు బహుమతులు అందజేత

చౌటకూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): పుల్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన అండర్-14, అండర్-17 విభాగాల మండల స్థాయి క్రీడా పోటీల్లో విజయం సాధించిన జట్లకు శు క్రవారం బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులు, జట్లకు పుల్కల్ తహసీల్దార్ కిష్టయ్య చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మండల స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలు



జన్నారం, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కలశాల లో శుక్రవారంరోజున ఫ్రెషర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్స రం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఏ. అంజయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి శరత్ కుమా ర్,లక్షటిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ లక్ష్మన్ రావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు ప్ర ఖ్యాతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ వినిత్ కు మార్, అధ్యాపక బృందం బాపూరావు, సాయి కు మార్, రవీందర్, నాగేశ్వర రావు, మోహన్, దేవేం దర్, శశికళ, కర్ణాకర్, స్వరూప, కుమారస్వామి, శివరాం, అభిలాష్, కొము రయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు అల్లాడుతున్నారు..

**- రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్**

కుకునూరుపల్లి, సెప్టెంబర్ 11,విజన్ ఆంధ్ర : రైతులకు 20 గంటలకరెంటు ఇస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కరెంటు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వేసిన పంటలకు కరెంటు రాక అరిగోస పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోకుండా డైవర్ట్ పాలిటిక్స్ తో కాలం వెళ్లదీస్తుందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుల వ్యవసాయం పండుగలా ఉండేదని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం దండుగలా మారిందన్నారు. రైతులకు 18గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకుంటే, రైతులతో కలిసి సబ్ స్టేషన్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బచ్చలి మహిపాల్, నర్సింలు, ఎల్లు శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, కర్ణాకర్ బిక్షపతి, నర్సింలు, సంతోష్, శ్రీనివాస్ చంద్రం, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చేపూర్‌లోని క్షత్రియ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకల నిర్వహణ



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ మండలంలోని చేపూర్ క్షత్రియ పాఠశాల నందు నర్సరీ నుండి రెండో తరగతి విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాతయ్యలు నానమ్మలు అమ్మమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ విలువలు సాంస్కృతి నీ తమ మనుమలకు మనుమరాలకు నేర్పించి వారి బావి జీవితానికి ఎంతగానో తోడ్పడాలని పేర్కొన్నారు. ఆధునికత పెరిగిపోతున్న ఈ రోజుల్లో గ్రాండ్ పేరెంట్స్ ప్రేమానురాగాలు చిన్నారులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాతయ్యలు నానమ్మలు అమ్మమ్మలు తమ అనుభవాలను తెలియజేస్తూ ఇటువంటి అద్భుత కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులకు తమ కుటుంబ చరిత్రను తెలియజేస్తామని దీనివల్ల చిన్నారులు కుటుంబం యొక్క విలువలు తెలుసుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రాండ్ పేరెంట్స్ కు పురుషుల మహిళల విభాగంలో పలు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు గ్రాండ్ పేరెంట్స్ అమ్మమ్మలు తాతయ్యలు నానమ్మలు తాతయ్యలు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంక్రిమెంట్లలో వివక్షపై కార్మికుల ఆందోళన

**- 17 మందికే ప్రత్యేక ఇంక్రిమెంట్లు.. మిగిలిన 73 మంది కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్**



చౌటకూర్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): ఒకే పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల మధ్య ఇంక్రిమెంట్ల విషయంలో యాజమాన్యం వివక్ష చూపుతోందని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని ఎంపీఈ డిస్టిలరీస్ పరిశ్రమ వద్ద పర్మనెంట్ కార్మికులు ఆందోళనకు దిగారు. ఉద్యోగులందరికీ న్యాయమైన వేతనాలు, సమాన ఇంక్రిమెంట్లు కల్పించాలని డిమాండ్ చేశారు.పరిశ్రమలో మొత్తం 90 మంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా, వారిలో కేవలం 17 మందికి మాత్రమే ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇచ్చారని కార్మికులు తెలిపారు. మిగిలిన 73 మంది కార్మికులకు ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఒకే సంస్థలో, ఒకే విధమైన బాధ్యతలు నిర్వహిస్తున్న కార్మికుల మధ్య ఈ తేడాకు కారణమేంటో యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కోరారు.ఎన్నో ఏళ్లుగా సంస్థలో పనిచేస్తున్నప్పటికీ తమకు వేతనాల పెంపు విషయంలో అన్యాయం జరుగుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల చదువులు, కుటుంబ పోషణ ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు, కార్మిక చట్టాల ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు తగిన వేతనాలు అందడం లేదని కొందరు కార్మికులు ఆరోపించారు. తమ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వడం లేదని తెలిపారు.కార్మికుల సమస్యలపై యాజమాన్యం స్పందించాల్సిందిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. తమ డిమాండ్లను పరిష్కరించకుండా జాప్యం చేస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు సరైన వైద్య సదుపాయాలు, అత్యవసర సమయంలో అంబులెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని కూడా కార్మికులు కోరినట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.కేవలం 17 మందికి ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇచ్చిన నిర్ణయానికి ప్రాతిపదిక ఏమిటి? మిగిలిన కార్మికులకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు? అనే ప్రశ్నలకు యాజమాన్యం వెంటనే సమాధానం ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించి అందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమ వైద్యులతో సమీక్ష సమావేశం

మహబూబ్ నగర్ : జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఛాంబర్ లో శుక్రవారం జిల్లాలోని పారామెడికల్ ఆప్తాలమిక్ అధికారులకు, రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమ(=దీూఖ) వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ సైతశాలలోని 6-10 తరగతుల విద్యార్థులందరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కంటి అద్దాలు, చికిత్సలు, రిఫరల్ సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలో నిర్వహించే కార్యక్రమం పై రోజువారీ ప్రగతి నివేదికలు పంపించాలని ఆదేశించారు. సమావేశం లో డిప్యూటీ డీ .ఎం. హెచ్.ఓ డా. శశికాంత్ , జిల్లా అంధత్వ నియంత్రణ అధికారి డా. సునీత, డా. శైలజ, =దీూఖ వైద్యులు,పారామెడికల్ ఆప్తాలమిక్ అధికారులు పాల్గొన్నారు.

## IPS హోదా పొందిన డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు ఘన సత్కారం

లింగాల గణపురం సెప్టెంబర్ 11 విజన్ ఆంధ్ర జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామ సర్పంచ్ జనగామ IPS హోదా పొందిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ని నెల్లుట్ల గ్రామ సర్పంచ్, లింగాల గణపురం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నర్సింగ రామకృష్ణ జనగామలోని డీసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, అణగారిన వర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్ సేవలను కొనియాడారు. విద్యార్థి యువత చరిత్రను తెలుసుకుని ఉన్నతంగా ఎదగాలని ప్రోత్సహించే ఆలోచనా విధానం కలిగిన అధికారిగా ఆయనను అభినందించారు. ఇలా హోదాతో మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవలందిస్తూ, బాధితుల పక్షాన నిలిచి పోలీస్ వ్యవస్థలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,,రాజూజూ డైరెక్టర్ గుర్రం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్, నాయకులు జెగ్గం ఆనంద్, శివరాత్రి ఎల్లయ్య తదితరులు పాల్గొని డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు అభినందనలు తెలిపారు.

# అడవుల సంరక్షణలో అధికారుల పాత్ర కీలకం

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మందమర్రి, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గాంధారి వనం ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడవి అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి హాజరై అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం అటవీ ప్రాంతంపై పడుతుందని, ఈ క్రమంలో అడవులు, పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారులు విశిష్ట కృషి చేస్తారని,ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడుతూనే అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అటవీ అధికారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైతం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జిల్లా కలెక్టర్ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాలిగారి కృష్ణ




దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): మండలంలోని దొమ్మాట గ్రామానికి చెందిన బాలిగారి కృష్ణను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్, జాతీయ నాయకులు సిద్దిని రాజమల్లయ్య, బొంబాయి వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశపాక రాజేందర్, ప్రధాన కార్యదర్శి భూమిగారి రాజేందర్, జిల్లా ఇన్‌చార్జి లింగాల కృష్ణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

జన్నారం, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర) : అడవులు, వన్యప్రాణుల రక్షణలో అటవీ అమరవీరులు చేసి న త్యాగాలు చిరస్మరణీయం అని రేంజ్ అధికారిణి మమత కుమారి అన్నారు. జాతీయ అటవీ అమ రవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని శుక్రవారం రోజున జన్నారం మండలకేంద్రం లోని అటవీ డివిజన్ కార్యాలయంలో అటవీ అమ రవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనం గా నివాళు లర్పించి వారి త్యాగాలను గుర్తుచేసు కున్నారు. అనంతరం అటవీ అధికారులు, సిబ్బంది ప్రధాన రహదారిపై ర్యాలీ తీశారు .ఈ సందర్భంగా రేంజ్ అధికారిణి మమత కుమారి మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ అమ రవీరుల త్యాగాలు మరువలేనివని అడవులు, వ న్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాము లు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడ్బీడ్ లో కళ్యాణమండపం నిర్మాణ పనులు శరవేగం

ముధోల్ :సెప్టెంబర్ 11:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలం లోని ఎడ్బీడ్ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణమండపం పనులుశరవేగంగా కొనసాగుతున్నాయి. ఆగస్టు 21న భూమిపూజనిర్వహించి పనులుప్రారంభించారు. సెప్టెంబర్‌లోగా షెడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ఫిబ్రవరిలోగా పూర్తి స్థాయి కళ్యాణ మండపాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ మండపం అందుబాటులోకి వస్తే ఎడ్బీడ్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. నిర్మాణ పనుల్లో భాగస్వాములవుతున్న సంఘ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

దౌల్తాబాద్, సెప్టెంబర్ 11 (విజన్ ఆంధ్ర): గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సర్పంచ్ పంజ స్వామి సూచించారు. శుక్రవారం ఆయన పాఠశాలలో భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో ఉ పసర్పంచ్ ప్రేమ్‌కుమార్, ఎస్‌డీఎంసీ సభ్యులు కమ్మరి నరేష్, మదారి సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేతలు దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలి

## – పసుల చంటి డిమాండ్



బోథ్. సెప్టెంబర్ 11. (విజన్ ఆంధ్ర) తెలంగాణలో దళితులపై బిఆర్ఎస్ నేతల మనువాద అహంకార దాడులు ఎక్కువయ్యాయని, దానికి బాధ్యత వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ దళిత సమాజానికి, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు, పౌర సమాజానికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ అడగజేందర్ తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించకుండా ఆయన చేసింది తప్పు కాదని బిఆర్ఎస్ ఎల్పి నేతలు వాదించడం, స్పీకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం రాజ్యాంగబద్ధ పదవులపై గౌరవం లేకపోవడం, చిన్నచూపు చూడడమే అవుతుందని విమర్శించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుండి కేసీఆర్ బయటకు రావాలని డప్పు యాత్రగా వెళ్లిన దళితులను అవమానించే విధంగా బిఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లు, పాలతో శుద్ధి చేయడం మనువాదము దొర అహంకారమే అవుతుందని ఇప్పటికైనా యావత్ తెలంగాణ సమాజం ఈ భావజాలాన్ని గ్రహించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దళిత నేతలు ఇప్పటికైనా మీ పార్టీ ఆది నాయకత్వం దళితులపై చూపుతున్న దళిత వ్యతిరేక విధానాలపై పోరాడాలని లేకుంటే మీ పార్టీని వదిలి దళిత సమాజంతో పాటు కలిసి పోరాడాలని హితవు పలికారు. ఈ కార్య క్రమంలో పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



చేగుంట. సెప్టెంబర్ 12 విజన్ ఆంధ్ర : చేగుంట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేగుంట ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైనటువంటి వారిని ఘనంగా సన్మానించిన ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంఈఓ నీరజ , ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉ పాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మింపబడుతుందని అన్నారు. మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉ పాధ్యాయులు జాతి నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదట ఉ పాధ్యాయ వృత్తిని చేపట్టి అంచలంచలుగా ఎదిగి రాష్ట్రపతిగా అయి ఆ వృత్తికి వన్నెతెచ్చిన మహానుభావుడు అని అన్నారు. సర్పంచ్ సంధ్రుకు స్రవంతి సతీష్ మాట్లాడుతూ అన్ని వృత్తులను తయారు చేసే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు అని అన్నారు . ఉపసర్పంచి మమ్మద్ రఫీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర పోషించాలని, అన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు ఎన్నికైన ఉపాధ్యాయులు పీజీహెచ్ఎం లతాంబరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, సిద్ది రాములు, సప్న, శ్రీవాణి, కాజా మొయినుద్దీన్, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, శ్రీనివాస్ రావు, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, వెంకయ్య, పూర్ణచందర్, తిరుపతి, నర్సింలు, ఎల్లయ్య, సంగీత, జ్యోతిర్మయి, చరందాస్, వనిత, శ్రీలత, స్వప్న, రంజిత్, నాగరాజు, గిరిజ రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన, సత్యనారాయణ, విట్టల్ రెడ్డి, రవిబాబు మరియు సి అర్ పి రమేష్, సంతోష్ రెడ్డి, ప్రవీణ్, వినోద లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణారావు , వెంకటరాంరెడ్డి, చందాయిపేట హెచ్ఎం విట్టల్ రెడ్డి, ఉపాధ్యాయుల సంఘాల, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం నవాత్ సురేష్, సిద్ది రెడ్డి, నాయకులు, గజగట్లనాగరాజు, కొంతాలపల్లి పెంటా గౌడ్, మణిరామ్, రావుల వెంకటేష్, జగన్ లాల్ నరసింహారావు, మల్లికార్జున్, మనోహర్రావు, తిరుపతి రెడ్డి, తంగేళ్లపల్లికి కృష్ణమూర్తి, బాల పోచయ్య, దేవరాజ్, రాజశేఖర్, వివిధ సంఘాల నాయకులు, చల్లా లక్ష్మణ్, వారాల నరసింహులు,పాండు, రాజశేఖర్, రామచంద్రం, కిషన్, రాఘవేంద్ర, బాలకిషన్, రమ, , సిద్దిరాములు, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస్, సరస్వతి, రాధా, రమ, రమాదేవి, , తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలి

## గణేష్ మండప నిర్వాహకులచే హుస్నాబాద్ ఏసిపి సదానందం సమావేశం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 11: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుస్నాబాద్ ఏసిపి సదానందం ఆధ్వర్యంలో రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపం నిర్వాహకులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని,ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందనిఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు ట్ప్జః// జూశీశ్రీఱవజూశీత్తీశ్రీ.ఱజూశీశ్రీఱవ.ట్రశీజ.ఱఅ అనే లింక్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీధర్, ఎస్ ఐ లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి హుస్నాబాద్ పోలీసు ఆధ్వర్యంలో కొన్ని సూచనలు విజ్ఞప్తులు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని గణేష్ మండపాల్లో విద్యుత్ అనుమతులు తీసుకోవాలని, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది కలిగించవద్దని, మద్యం సేవించి శుభయాత్రలో పాల్గొనవద్దని పోలీస్ పోలీసులు సూచించిన సమయానికి శోభయాత్ర నిర్వహించాలని నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని, మండపాల్లో అనుమానాస్పద వస్తువులు బ్యాగులు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు సూచించారు.